తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

సంపుటి :03, సంచిక :25 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, ఆదివారం జులై 20, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## హైకోర్టు సిజెగా జస్టిస్ అపరేశ్ కుమార్ ప్రమాణం

**రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ - సిఎం రేవంత్ హాజరు**



**హైదరాబాద్,జూలై 19(తెలుగు - వెలుగు):** తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో మధ్యాహ్నం 12:30 గంటలకు జస్టిస్ ఏకే సింగ్ తో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు, డీజీపీ, హైకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ మంత్రులు తదితరులు హాజరయ్యారు. కాగా తెలంగాణ మిగతా2లో...



## కులగణనతో బిసిల అభ్యున్నతి..

# సామాజిక న్యాయం

**- తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా సిఎం అభివర్ణన**

**- ప్రభుత్వానికి నివేదిక అందచేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి**

**హైదరాబాద్,19(తెలుగు - వెలుగు):** రాష్ట్రంలో జరిగిన కులగణన కేవలం డేటా సేకరణ కాదని.. ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి, సామాజిక న్యాయం అమలు చేసేందుకు కులగణన ఉపయోగపడుతుందన్నారు. కులగణనపై సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని నిపుణుల కమిటీ- ఎంసీహెచ్‌ఆర్‌డీలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమైంది. 300 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కులాల వారీగా వెనుకబాటుతనాన్ని విశ్లేషించిన కమిటీ-.. కొత్త పాలసీలతో పాటు- ప్రస్తుత విధానాలను మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలను నివేదికలో పొందుపర్చింది. కమిటీ సూచనలపై కేబినెట్‌లో చర్చించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది. మిగతాది 2లో...

## నగరంలోని కాలుష్యకారక పరిశ్రమల తరలింపు

**ఓఆర్ఆర్ అవతలికి వేగంగా తరలించాల్సిందే**

**ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి**




## జూబ్లీహిల్స్ గెలుపు మాదే: పిసిసి చీఫ్




## 2026 నాటికి కాజీపేటలో
# రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

**750 కోట్లతో రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్**

**శరవేగంగా సాగుతున్న కోచ్ ఫ్యాక్టరీ పనులు**

**వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారీ**

**పనులను పరిశీలించిన అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి**





**హనుమకొండ,జూలై 19(తెలుగు - వెలుగు):** ఖాజీపేట రైల్వే మానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్ట్ వల్ల చాలా మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. దేశంలోనే ఇది.. పెద్ద రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ అని.. వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారవుతాయని మంత్రి వెల్లడించారు. 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభం అవుతుందని.. కాజీపేట నుంచి త్వరలోనే 150 లోకోమోటివ్‌లు కూడా ఎగుమతి అవుతాయని కేంద్రమంత్రి చెప్పారు. త్వరలోనే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని రైల్వే మంత్రి చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారతీయ రైల్వేలు పురోగమిస్తున్నాయని మంత్రి వెల్లడించారు. మిగతా2లో...



## ఫోన్ ట్యాపింగ్ కేసు

**- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు**

**హైదరాబాద్,19(తెలుగు - వెలుగు):** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో విచారణలో భాగంగా మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ మిగతా2లో...

## భారీ వర్షాలతో అప్రమత్తంగా
# ఉండాలి

**హైదరాబాద్ వాసులకు మంత్రి పొన్నం సూచన**




# హుజూరాబాద్
# అనేక త్యాగాలకు అడ్డా ...

**బిఆర్ఎస్ నుంచి రావడానికి అనేక కారణాలు**

**పదవుల కోసం ఏనాడూ పార్టీ మారలేదు**

**అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి అనేకులు కుట్ర**

**కొందరు కడుపులో కత్తులు పెట్టుకుని మాట్లాడుతారు**


**ఇక నుంచి స్ట్రేట్ ఫైట్..నో స్ట్రేట్ ఫైట్**

**హుజూరాబాద్ కార్యకర్తలతో ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు**



**హైదరాబాద్,జూలై 19(తెలుగు - వెలుగు):** హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా అని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హుజూరాబాద్ నుంచే అనేక పోరాటాలు చేశామన్నారు. కొందరు సామాజిక మధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి నుంచి బయటికి రావడానికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదని చెప్పారు. హైదరాబాద్‌లోని శామీర్‌పేటలో హుజూరాబాద్ భాజపా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్‌కు నా నిర్ణయాలు మొహమాటం లేకుండా చెప్పాను. గతంలో హుజూరాబాద్ ఉపఎన్నికల్లో ప్రజల ఆత్మగౌరవం గెలిచింది. నేను అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా. గతంలో హుజూరాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో నా ఓటమికి చాలా మంది కుట్రలు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నా అడుగు పడని గ్రామాలు లేవు. నేను పోరాటాలు చేస్తే కరీంనగర్ ప్రజలు అండగా ఉండేవారు. హుజూరాబాద్ గడ్డలో ప్రతి గ్రామంలోని వార్డు సభ్యుడిని గెలిపిస్తామని ఈటల తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉంటానని, వారిని కడుపులో పెట్టుకుని కాపాడు కుంటానని అన్నారు. ఇదే సందర్భంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. హుజురాబాద్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శామీర్‌పేట్‌లోని ఈటెల రాజేందర్ ఇంటికి శనివారం కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. వారిని ఉద్దేశించి రాజేందర్ మాట్లాడారు. హుజురాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా అని మిగతా2లో...

## ఏపీ మద్యం స్కామ్..
## వైఎస్సార్‌సీపీ ఎంపీ
## మిథున్‌రెడ్డి అరెస్ట్..!






## జూరాల ప్రాజెక్టుకు కొనసాగుతున్న
## వరద.. 23 గేట్లు ఎత్తివేత

**మహబూబ్‌నగర్,జూలై 19(తెలుగు - వెలుగు):** జూరాల ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో అధికారులు ప్రాజెక్టు 23 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జూరాలకు 1.15 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, 1.22 లక్షల క్యూసెక్కుల వరద దిగువకు వెళ్తున్నది. ఇందులో స్పిల్‌వే ద్వారా మిగతా2లో...

# కులగణనతో బిసిల అభ్యున్నతి..సామాజిక న్యాయం

(మొదటి పేజీ తరువాయి)

వెనుకబాటుతనంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య తేడాలు, వాటికి కారణాలను కూడా అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమైందని.. దేశానికి రోల్ మోడల్‌గా మారుతుందని నిపుణుల కమిటీ అభిప్రాయ పడింది.రాష్ట్రంలో చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ– ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించింది. ఎంసీహెచ్‌ఆర్డీలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ వర్కింగ్ గ్రూప్ ఛైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణులు సమావేశమయ్యారు. సీఎంతో పాటు– డిప్యూటీ– సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు సిఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సాంఘీక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఈ.శ్రీధర్, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. శరత్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వర్కింగ్ గ్రూప్ ఛైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కంచె అయిలయ్య, సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, డా. సుఖదేవ్ తొరాట్, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భూక్య, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ జీన్ డ్రెజ్, ప్రొఫెసర్ థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి ఈ సందర్భంగా తమ నివేదికను అందించారు. ఈ సర్వే సైంటిఫిక్ అని నిరూపిత మైందని, తెలంగాణ నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమని, దేశానికి రోల్ మోడల్ గా మారుతుందని నిపుణుల కమిటీ– అభిప్రాయపడింది. నిపుణుల కమిటీ– సమర్పించిన నివేదికలోని అంశాలను, సూచనలను కేబినెట్ లో చర్చించి ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటు–ంది. మొదటి దశలో 2024 నవంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు 50 రోజుల పాటు– రాష్ట్రమంతటా సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం జనాభాకు చెందిన సమాచారం సేకరించేందుకు ప్రతి జిల్లాలో ప్రతి 150 కుటుంబాలను ఒక బ్లాక్ గా ఎంచుకుంది. ఒక్కో బ్లాక్ కు ఒక ఎన్యుమరేటర్ను, ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ను నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా 1,03,889 మంది ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లతో శాస్త్రీయంగా సర్వే చేయించింది. మొదటి విడతలో రాష్ట్రంలో రాష్ట్రంలో 96.9 శాతం కుటు–ంబాలను సర్వే చేసి ఆయా కుటుంబాల వివరాలను 36 రోజుల్లో డేటా ఎంట్రీ– చేయించింది. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేసిన కుటు–ంబాలు కొన్ని వేర్వేరు కారణాలతో సర్వేలో తమ వివరాలు నమోదు చేయకపోవటంతో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రెండో విడతలో వివరాల నమోదుకు అవకాశం కల్పించింది. మీ సేవా కేంద్రాలు, జీహెచ్ఎంసీ, ఎంపీడీవో ఆఫీసులు, వెబ్సైట్ ద్వారా తమ వివరాలకు నమోదు చేయించింది. ఈ సర్వే వివరాల నివేదికను ప్రభుత్వం అసెంబ్లీకి సమర్పించింది. సర్వే ఫలితాలను అధ్యయనం చేసి విధాన నిర్ణయాలను రూపొందించేందుకు వీలుగా సర్వే డేటాను విశ్లేషించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్య నిపుణుల వర్కింగ్ గ్రూప్ను ఏర్పాటు చేసింది. సర్వే ఫలితాలను విశ్లేషించి వివరణాత్మక నివేదికను అప్పగించే బాధ్యతను ఈ నిపుణుల కమిటీకి అప్పగించింది. వివిధ దఫాలుగా సమావేశాలు జరిపిన కమిటీ– డేటాను సేకరించిన పద్దతి నిశితంగా ఉందని గుర్తించింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు– ఇప్పుడు అమల్లో ఉన్న విధానాలను మెరుగుపరిచేందుకు, సామాజిక న్యాయం, సామాజిక సాధికారత మరియు వెనుకబడిన బలహీనవర్గాల వర్గాల అభ్యున్నతిని మెరుగు పరిచేందుకు సహాయపడుతుందని సూచించింది.

# నగరంలోని కాలుష్యకారక పరిశ్రమల తరలింపు

- ఓఆర్ఆర్ అవతలికి వేగంగా తరలించాల్సిందే
- ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి



**హైదరాబాద్,జూలై 19(తెలుగు - వెలుగు):**ఓఆర్ఆర్ లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమలన్నిటిని ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణ సమావేశంలో మంత్రులు, కమిటీ– సభ్యులైన ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు పాల్గొన్నారు. పరిశ్రమల తరలింపునకు సంబంధించి విధి విధానాలు, తరలింపు కేలండర్ ను రూపొందించాలని, తరలింపు ప్రక్రియకు తుది గడువును ఖరారు చేయాలని సబ్ కమిటీ– సభ్యులు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఉన్న రాజీవ్ స్వగృహ పథకం కింద వివిధ దశల్లో ఉన్న ఇల్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఉన్న ఖాళీ స్థలాల విక్రయాలకు సంబంధించి సమావేశంలో సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో కొనసాగే బహిరంగ వేలం ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సబ్ కమిటీ– సభ్యులు సూచించారు.సామాన్యులు, మధ్య తరగతి వర్గాలకు ఇల్లు అందుబాటులో ఉండేలా హౌసింగ్ బోర్డు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. గత నెల రోజుల వ్యవధిలో వివిధ శాఖల ఆదాయాల పెరుగుదలపై ఆయా శాఖలో ఉన్న అధికారులు సమావేశంలో నివేదిక సమర్పించారు. కమర్షియల్ టాక్స్ శాఖలో 1.8 శాతం, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖలో 3.6 శాతం, గనుల శాఖలో 7శాతం ఆదాయం పెరుగుదల ఉన్నట్టు– అధికారులు మంత్రులకు నివేదించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్ సుల్తానియా, పరిశ్రమల శాఖ స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, మెట్రోపాలిటన్ ఏరియా నగర అభివృద్ధి శాఖ సెక్రటరీ,ఇలంబర్తి, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్, గనుల శాఖ కమిషనర్ శశాంక, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, టిజిటిడిసి మేనేజింగ్ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, డిప్యూటీ– సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

(మొదటి పేజీ తరువాయి)

కాజీపేటలో 750 కోట్ల రూపాయలతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పనుల పరిశీలన నిమిత్తం శనివారం కేంద్రమంత్రులు యూనిట్‌ను సందర్శించారు. తెలంగాణలో ఇదో పెద్ద ప్రాజెక్టు అని చెప్పిన కేంద్రమంత్రి.. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. అనంతరం అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ..కాజీపేటలో మెగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం నిర్మిస్తోందని..పనులు వేగంగా సాగుతున్నా యని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని.. ఆ కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. భవిష్యత్తులో కాజీపేట ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. వరంగల్ ప్రజల కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కాజీపేట రైల్వేకోచ్ పరిశ్రమ అనేది వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ అనేది 40 ఏళ్ల పోరాటమని, పివి నరసింహారావు కూడా కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నించారని కిషన్ రెడ్డి అన్నారు. రైల్వే వ్యాగన్లు, కోచ్ లు, ఇంజిన్ల తయారీ పరిశ్రమను కాజీపేటకు ప్రధాని మంజూరు చేశారని, మోడీ ఏదైనా మాట ఇస్తే.. తప్పకుండా నెరవేరుస్తారని పేర్కొన్నారు.మోడీ గ్యారెంటీకి ప్రతిరూపమే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అని కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని స్వయంగా భూమిపూజ చేశారని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీతో 3 వేల మందికి నేరుగా ఉపాధి కల్పిస్తామని, తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నాం అని తెలియజేశారు. వరంగల్ కు ఎయిర్ పోర్టు కూడా ఇప్పటికే రావాల్సి ఉందని, ఎయిర్ పోర్టుకు భూములివ్వాలని గతంలో మాజీ సిఎం కెసిఆర్ ను కోరామని చెప్పారు. భూసేకరణ గురించి ఈ ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నామని, ఎంత త్వరగా భూములిస్తే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు పూర్తవుతుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాజీపేట మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తెలంగాణ ప్రజల చాలా ఏళ్ల కల అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

# హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా ...

(మొదటి పేజీ తరువాయి)

ఉద్ఘాటించారు. ఇక నుంచి అక్కడ స్టేట్ ఫైట్ ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. అప్పుడు కేసీఆర్ తన విషయంలో చేసింది అదేనని గుర్తుచేశారు. అయినా హుజురాబాద్ బిడ్డలు తనను కాపాడుకున్నారని ఉద్ఘాటించారు. తాను అలాగే వారిని కాపాడుకుంటానని మాటిచ్చారు. దక్షిణ భారతదేశంలో తన నియోజకవర్గానికి నేరుగా వచ్చి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశం పెట్టారని ఎంపీ ఈటెల రాజేందర్ గుర్తుచేశారు. శత్రువుతో కొట్లాడవచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకొనే వారితో పోరాటం చేయ లేమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీలో అన్నిరకాల అంశాలని పరిగణనలోకి తీసుకుంటారనే ఈ పార్టీలో చేరానని చెప్పుకొచ్చారు. తెలంగాణలో తాను తొక్కని ఇంటి గడప లేదని.. తనకు తెలియని వారు లేరని... బీసీ బిడ్డగా తాను మంత్రి పదవులు పొందానని గుర్తుచేశారు. మనమంతా దేశ ధర్మం కోసం కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని.. ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని విమర్శించారు. కచ్చితంగా హుజురాబాద్ వస్తా.. మీ వెంట ఉంటానని హామీ ఇచ్చారు. తనను ఏడుసార్లు గెలిపించారని... ఎవరికీ భయపడేది లేదని రాజేందర్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో చిన్న మనస్కులు, కురుస మనస్తత్వం ఉన్న వాళ్లు ఉంటారని తెలిపారు. వాళ్లు కడుపులో కత్తులు పెట్టుకొని ఉంటారుని.. అలాంటిది వారితో యుద్ధం చేయడం కష్టమే కానీ ఎదురెళ్లి నిలబడాలని చెప్పుకొచ్చారు. ఇక నుంచి హుజురాబాద్‌లో ప్రతి మండలానికి ఒక కార్యా లయం ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ,కేసీఆర్ లాంటి వాళ్లతో తాను కొట్లాడానని గుర్తుచేశారు. సముద్రంలో తుఫాన్ వచ్చే ముందు సైలెంట్‌గా ఉంటదని చెప్పుకొచ్చారు. తన లాంటి వాళ్లు మాట్లాడితే సమాజం రియాక్ట్ అవుతుందని.. తాను ప్రజల నుంచి వచ్చిన వాడినని, ప్రజలే తనకు న్యాయ నిర్ణేతలని ఈటెల స్పష్టం చేశారు.

## జూరాల ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద.. 23 గేట్లు ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి)

89,976 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 28,749 క్యూసెక్కులు, నెట్టెంపాటు లిఫ్ట్‌కు 750 క్యూసెక్కులు, భీమా లిఫ్ట్‌కు 1400 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ ఎత్తిపోతలకు 315 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు.ఇక జూరాల ప్రాజెక్టు మొత్తం నీటిమట్టం 318.51 మీటర్లు కాగా ప్రస్తుతం 317.420 మీటర్లు ఉన్నది. జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలకు గాను ఇప్పుడు 7.498 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.

## కార్ల షోరూమ్‌లోకి వరద

**హైదరాబాద్,జూలై 19(తెలుగు - వెలుగు):**భారీ వర్షంతో రసూల్‌పురలోని పైగా కాలనీ విమాన నగర్‌లో వరద బీభత్సం సృష్టించింది. ఓ కార్ల షోరూమ్‌లోకి 4 అడుగుల మేర వరద చేరింది. దీంతో అందులో పనిచేస్తున్న సుమారు 30 మంది సిబ్బంది చిక్కుకున్నారు. తమను రక్షించాలని పోలీసు, డీఆర్ఎఫ్, హైడ్రా అధికారులకు షోరూమ్ సిబ్బంది సమాచారం ఇచ్చారు. హైడ్రా బృందం రంగంలోకి దిగి షోరూమ్ వెనుక వైపు నుంచి వారిని తరలించారు. బోట్ల ద్వారా వారిని బయటకు తీసుకొచ్చారు.

# హైకోర్టు సిజెగా జస్టిస్ అపరేశ్ కుమార్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)



హైకోర్టు ఏర్పాటైన తర్వాత జస్టిస్ ఏకే సింగ్ ఏడవ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యారు. త్రిపుర హైకోర్టు సీజేగా పనిచేస్తున్న ఆయన బదిలీపై తెలంగాణకు వచ్చారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన జస్టిస్ సుజయ్ పాల్ కోల్ కతా హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ 1965 జులై 7న జన్మించారు. ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్ బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు ఉత్తర ప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 2001 లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012 జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ– ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గా 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. 2023 ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు సీజేగా పదోన్నది పొందగా తాజాగా ఆయనను తెలంగాణ హైకోర్టుకు సీజేగా నియమిస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఆమోదించారు.

## జూబ్లీహిల్స్ గెలుపు మాదే: పిసిసి చీఫ్



**హైదరాబాద్, 19(తెలుగు - వెలుగు):**జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థిని పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయిస్తుందని అన్నారు. ఎవరు పోటీలో ఉన్నా కాంగ్రెస్ విజయం లక్ష్యంగా కృషి చేస్తామని అన్నారు. బనకచర్ల విషయంలో హరీశ్‌రావు అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ప్రజల ఆకాంక్షల మేరకే తెలంగాణలో పాలన జరుగుతోందని వివరించారు. నిత్యం విమర్శలే లక్ష్యంగా హరీష్ రావు ఎజెండాగా ఉందన్నారు. అంతకుముందు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మురళీగౌడ్, సంజయ్‌గౌడ్ పార్టీలో చేరారు. వారికి మహేశ్‌కుమార్ గౌడ్ కండువా కప్పి ఆహ్వానించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

(మొదటి పేజీ తరువాయి)

నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ అధికారులు నోటీసులు అందించారు. నోటీసు అందుకున్న రెండు రోజుల్లో ఉదయం 11 నుండి సాయంత్రం 6 గంటల్లోపు వాగ్మూలం ఇచ్చేందుకు తమ కార్యాలయానికి రావాలని పేర్కొన్నారు. కాగా సిట్ నోటీసులపై ప్రవీణ్ కుమార్ స్పందించలేదు. వాగ్మూలం ఇచ్చేందుకు ఆయన నిరాకరించినట్లు– తెలుస్తోంది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వాల్సి వస్తుందనే నిరాకరిస్తున్నట్లు– సమాచారం. అయితే ఈనెల 14 న ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు ఇవ్వగా ఆయన ఇంకా స్పందించలేదు. గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో.. బీఆర్ఎస్ ప్రభుత్వం తన ఫోన్ ను హ్యాక్ చేస్తుందని, ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడుతుందని కేంద్ర ఎన్నికల సంఘంతో డీజీపీకి ఆయన ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. వాటి ఆధారంగానే ప్రవీణ్ కుమార్‌కు నోటీసులు ఇచ్చారు.

# భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

- హైదరాబాద్ వాసులకు మంత్రి పొన్నం సూచన



**సిద్దిపేట,జూలై 19(తెలుగు - వెలుగు):** హైదరా బాద్‌లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. జిహెచ్ఎంసి విభాగం ప్రత్యేక చర్యలు తీసుకుందని అన్నారు. హైదరాబాద్‌లో వర్షాలపై స్వయంగా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ఎక్కడైనా ఇబ్బందుల ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇప్పటికే జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్, పోలీస్ కమిషనర్, వాటర్ వర్క్, ఇతర అధికారులను అప్రమత్తం చేసినట్లు– చెప్పారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 25 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జాప్యం లేకుండా త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# ఏపీ మద్యం స్కామ్..

## - వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్..!



**విజయవాడ,జూలై 19(తెలుగు - వెలుగు):** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్ అయ్యారు. మిథున్‌రెడ్డికి నోటీసులు ఇచ్చి అరెస్ట్ చేశారు పోలీసులు. అరెస్ట్‌పై ఎంపీ కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చిన సిట్ అధికారులు.. కోర్టుకు హాజరుపరిచే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో మిథున్‌రెడ్డి ఏ–4 నిందితుడిగా ఉన్నారు. కాగా, ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు శనివారం మిథున్ రెడ్డిని విచారణకు పిలిచి దాదాపు ఐదు గంటలకు పైగా విచారించారు. డొల్ల కంపెనీల నుంచి అంతిమ లబ్ధిదారునికి ముడుపులు చేర్చడంపై మిథున్ రెడ్డిని ఎక్కువగా ప్రశ్నించినట్లు– తెలుస్తోంది. మిథున్‌రెడ్డి విచారణ ఈ కేసులో కీలకంగా భావిస్తున్న పోలీసులు.. లిక్కర్ కేసు ప్రాథమిక చార్జ్‌షీట్లను కోర్టుకు తీసుకెళ్లారు. 300 పేజీలతో కూడిన ఈ చార్జ్‌షీట్‌లో 100కు పైగా నివేదికలు పొందిపరిచినట్టు– సమాచారం. రూ.62 కోట్లు– సీజ్ చేసినట్టు– సిట్ అధికారులు చార్జ్‌షీట్‌లో పేర్కొన్నట్టు– తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకూ 268 మంది సాక్షులను సిట్ విచారించినట్లు– తెలుస్తోంది. ఇలా ఉండగా, ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి, 2019–2024 మధ్య ఈూఈ ప్రభుత్వ హయాంలో జరిగిన రూ. 3,200 కోట్ల అక్రమాలకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఎంపీ మిథున్ రెడ్డితో కలిపి ఇప్పటి వరకు 12 మంది అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఇప్పటివరకూ మొత్తం 33 మందిపై ఆరోపణలు ఉండగా, మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి వంటి వాళ్లు ఇంకా అరెస్ట్ కాలేదు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతున్నందున త్వరలో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉంది.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం, 20 జులై 2025



## ఎన్టీఆర్ నగర్లో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, సంతోష్ బిరాదర్, రాజ్యలక్ష్మి, సౌందర్య, కృష్ణవేణి, లావణ్య, సరిత, సురేష్, పద్మ, లత, శ్రావణి, సాయి, జ్యోతి, సత్య, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేట పంచశీల పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు..



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధి మూసాపేట చిత్తారమ్మ నగర్ లోని పంచశీల స్కూల్లో శనివారం బోనాల ఉత్సవాలు విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలు తయారుచేసి డప్పుల దరువులతో, పోతురాజుల విన్యాసాలతో, చిత్తరమ్మ తల్లికి బోనాలను మొక్కులుగా సమర్పించారు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే ఈ వేడుకలు భావితరాల విద్యార్థుల కు తెలియజేయడం కోసం బోనాల జాతరను నిర్వహించినట్టు చెప్పారు, అలాగే బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలన దక్షుడు చంద్రబాబు : మనోజ్ రెడ్డి



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** పరిపాలన దక్షుడైన సీఎం చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అనపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి అన్నారు.శనివారం వెంకటాపురంలో సుపరిపాల నలో తొలి అడుగులో భాగంగా మనోజ్ రెడ్డి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో జరిగిన సంక్షేమ, అభివృద్ధి వివరిస్తూ ప్రజలకు కరపత్రాలు అందజేశారు. వెంకటాపురంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందిన రూ.5 కోట్ల 25 లక్షలు 57 వేలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగంపేట మండల కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సంపేట శాసనసభ్యులు దొంతిని కలిసిన రజక సంఘం నాయకులు

**నెక్కొండ జూలై 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన రజక సంఘం నాయకులు, బాధ్యులు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వారి యొక్క ఆరాధ్య దైవం మడేలయ్యా ఆలయ నిర్మాణం,అదేవిధంగా తొలి దశ తెలంగాణ, ఉద్యమ కారిణి చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపన అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రజక సంఘ సభ్యులు కోరిన ఉద్దేశించి మాట్లాడుతూ,వారి యొక్క విన్నపం పట్ల సానుకూలంగా స్పందించడం జరిగింది.

## మండల కేంద్రములో సీఎం రిలీఫ్ ఫండ్





**తెలుగు వెలుగు ప్రతినిధి(ఏ ర్గట్ల మండల్):** ఈ రోజు ఏర్గట్ల మండల కేంద్రములో సీఎం రిలీఫ్ ఫండ్ 84500 రూపాయల చెక్కులను 4 మంది లబ్ధిదారులు 1) జక్కుల ఖాసీం - 32000 2) పడిగెల గంగు - 17000 3) బర్మా ప్రవీణ్ - 22000 4) భాత్మశ్రీ లక్ష్మి - 13500 రూపాయల చెక్కులను ఇంటి వద్దకువెళ్లి అందచేసిన కాంగ్రెస్ నాయకులు. ఇట్టి చెక్కులను ఆరోగ్య రీత్యా దవాఖానలో చికత్స చేపించుకున్నవారికి మంజూరు ఇప్పించిన బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ గారికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోల్ల శివకుమార్ మాట్లాడుతూ ఈ ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 19 నెలలోపే పార్టీలకు అతీతంగా ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా వారి ఇంటి నుండి అప్లికేషన్లు స్వీకరించి చెక్కులు మంజూరు అయినా తర్వాత వారి ఇంటి వద్దకే వెళ్లి లబ్ధిదారులకు అందచెయ్యడం జరుగుతుంది. ఏర్గట్ల టౌన్ కు సంబదించి ఇప్పటికీ 19 నెలలోనే 74 కుటుంబాలకు లబ్ధి చెక్కులను అందచేయటం జరిగింది. ఇంకా 46 వరకు అప్లికేషన్లు పెండింగ్ యున్నవి అవి మంజూరు కావాల్సి యుంది. ప్రతి ఒక్కరికి ఆలస్యమైనా రావడం పక్కా జరుగుతుందని గ్రామములో ఎవరు CMRF అప్లికేషన్ అందచేసిన మంజూరు చేపించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటు ఒదని శివకుమార్ అన్నారు. ఈ కార్యక్రమములో టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండ్ల రాజారెడ్డి, గడ్డం జీవన్, బద్దం లింగారెడ్డి, కురాకుల బొర్రన్న, ముస్కు మోహన్, దండేవోయిన సాయన్న, పన్నాల నర్సారెడ్డి, బద్దం ఇంద్రసేన రెడ్డి , పడిగెల చిన్న గంగారాం, రాజారావు సహదేవ్, కురాకుల సాయన్న, ఇబ్రైపట్నం చిన్న భూమన్న, ఇబ్రైంపట్నం చిన్న గంగాధర్, దండేవోయిన సాయి కుమార్, పాకాల ప్రసాద్ గౌడ్, జంగాల పెద్దోల్ల శ్రీను, మునిమాణిక్యం అజయ్, ఎస్కే సలీం, మదస్తూ చిన్న య్య, సున్నపు శ్రీను, పుల్లూరు గణేష్, బద్దం ముత్తెన్న, ప్లేట్ల పెద్ద భూమన్న, సున్నపు శ్రీను, దం డేవోయిన బుడ్రిస్, కాంగ్రెస్ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు. జై కాంగ్రెస్ ( 19-07-25 )

## వరసిద్ధి వినాయక దేవాలయం ముందు రెండవ రోజు భక్తుల నిరసన...

● ఆలయ భూములను హౌసింగ్ బోర్డు అధికారులు విక్రయిస్తున్నారని ఆరోపణ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఆలయానికి సంబంధించిన భూములను హౌసింగ్ బోర్డ్ అధికారులు విక్రయిస్తున్నారంటూ ఆరోపిస్తూ వరుసగా రెండవ రోజు శనివారం వరసిద్ధి వినాయక దేవాలయం ముందు ఆలయ భక్తులు నిరసన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గుడులు, బడులు, 30 గజాల భూములను హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి పెట్టి దేవాలయాలను సైతం అరిష్టం చేస్తున్నారని హిందూ బంధువులు, స్థానికవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కె.పి.హెచ్.బి కాలనీలో 40 సంవత్సరాలుగా ఉంటున్నటువంటి వరసిద్ధి వినాయక దేవాలయానికి సంబంధించిన భూమిని హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి పెట్టాలని ఉద్దేశంతో దాని చుట్టూ ప్రహరీ నిర్మించి కోట్ల రూపాయలు దండుకోవాలని చూస్తున్నారు తప్పితే వినాయక భక్తులకు ఆలయానికి ఉన్న భూములు అమ్మొద్దని ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కె.పి.హెచ్.బి కాలనీలో కనపడిన భూములన్ని అమ్ముతున్నారని కానీ ప్రతి వినాయక చవితి, దేవీ నవరాత్రి ఉత్సవాలలో, అయ్యప్ప మలదరణ సమయాలలో దాదాపు 5000 మంది భక్తులకు అన్నదానం చేసేటువంటి స్థలాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి చేపట్టొద్దని, సీఎం రేవంత్ రెడ్డి కూడా దీనిపై స్పందించి ఆలయానికి సంబంధించిన భూముల ను పరిరక్షించే విధంగా చూడాలని కాలనీవాసులు, లక్ష్మీ గణపతి భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పరిసరాల పరిశుభ్రత కోసం నిరంతరం పాటుపడుతున్న పారిశుద్ధ కార్మికుల వారి కష్టాన్ని గుర్తించి గౌరవిద్దాం: ఎమ్మెల్యే కృష్ణారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పరిసరాల పరిశుభ్రత కోసం నిరంతరం పాటుపడుతున్న పారిశుద్ధ కార్మికుల వారి కష్టాన్ని గుర్తించి గౌరవిద్దా మనీ కూకట్పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు పేర్కొన్నారు.కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో శనివారం జిహెచ్ఎంసి కార్మికులకు వ్యక్తిగత పరిశుభ్రత పరిరక్షణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి రక్షణ కవచంలా పారిశుధ్య కార్మికులు ఉంటారనీ అనడంలో అతి శయోక్తి లేదని అన్నారు. పరిసరాల పరిశుభ్రత విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం పనిచేస్తున్న పరిశుద్ధ కార్మికులను ప్రతి ఒక్కరు గుర్తించి గౌరవించాలని చెప్పారు. కార్మికులు కూడా ఆయురారోగ్యాలతో ఉంటేనే మనం బాగుంటామని వారి వ్యక్తిగత పరిశుభ్రత కోసం ఈ కిట్లను అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ , ఎస్ ఎస్ మానో రెడ్డి, ఎస్ ఆర్ పి వినయకాంత్ , ఎస్ ఎఫ్ వికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సెట్విన్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువ పత్రాలు

● అందజేసిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్‌కుమార్ శేట్కార్ మరియు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి





**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జూలై 19 :** పట్టణంలోని సెట్విన్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన అభ్యర్థులకు శనివారం ధ్రువ పత్రాలు అందించిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్‌కుమార్ శెట్కార్ మరియు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి. ఈ సందర్భంగా ఎంపి సురేష్ శెట్కార్ సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ సెట్విన్ లో శిక్షణ పొందిన అభ్యర్థులు స్వయం ఉపాధితో చాలా మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందన్నారు. సెట్విన్‌లో శిక్షణ పొందే అభ్యర్థులకు ఉజ్వల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25% ఫీజు చెల్లిస్తామని చెప్పడం చాలా అభినందనియమన్నారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ ఎం.డి. వేణుగోపాల్‌రావు, అర్డీవో రాంరెడ్డి, మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, సిడిసి చైర్మన్ ముబీన్, మున్సిపల్ కమిషనర్ సుభాష్ రావు, ఎంపిడిఓ మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి,డిసిసి జనరల్ సెక్రటరీ మల్లికార్జున్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు.రాజశేఖర్,తాహేరా బేగం,కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ వైస్ చైర్మన్ భీమయ్య,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అసెంబ్లీ అధ్యక్షుడు జమిలాలోద్దిన్,మాజీ వైస్ యం.పి.పిరాములు,మల్లారెడ్డి,సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,గుండా రెడ్డి,శుక్లవర్ధన్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,అరుణ్,రాజు,నాగి శెట్టి,ఇమామ్ పటేల్,జుబేర్ పటేల్,జావీద్,గోపాల్, నర్సింహులు,బాణోత్ రాజు నాయక్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పి.నాగిరెడ్డి,రాష్ట్ర కార్యదర్శిహర్షవర్ధన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ ఆయా మండలాల అధ్యక్షులు కిరణ్ గౌడ్, సునీల్,మల్లికార్జున్ మరియు సెట్విన్ శిక్షణ సిబ్బంది,అధికారులు,సెట్విన్ శిక్షణ పొందిన అభ్యర్థులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు చేయూత: టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

● ఒక లక్ష తొమ్మిది వేల రూపాయలు బండి రమేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేత...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలకు చేయూత లభిస్తోందని టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన 1 లక్ష 9 వేల రూపాయలకు సంబంధించిన చెక్కులను పార్టీ కార్యాలయంలో శనివారం అందజేశారు. కూకట్పల్లి నియోజకవర్గం లోని రాచూరి సంధ్యారాణి, చంద్రమౌళి లకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరయ్యాయి. చెక్కులను శనివారం బండి రమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, తూము వేణు, మస్తాన్ రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి వరరేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వివేకానంద హై స్కూల్‌లో కరస్పాండెంట్ కరుణసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బోనాల సంబరాలు




**జిన్నారం:** వివేకానంద హై స్కూల్ లో ఘనంగా బోనాల సంబరాలు నిర్వహించారు. కరస్పాండెంట్ ఆధ్వర్యంలో రానున్న ఆదివారం బోనాల పండుగ పురస్కరించుకొని శనివారం వివేకానంద హై స్కూల్ లో పిల్లలు బోనాలు ఎత్తుకొని నృత్యాలు ఆట పాటలతో ఆడుతూ ఉపాధ్యాయులు పిల్లలతో కలిసి ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండంట్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులతో ఎంతో సంబురంగా బోనాల సంబరాలను జరిపామని చెప్పారు. ఈ బోనాల సంబరాలలో విద్యార్థిని, విద్యార్థులు పోతురాజు వేషాలతో, అమ్మవారి వేషధారణతో ఎంతగానో అలరించారు. పాఠశాల ఉపాధ్యాయులు సహకారంతో విద్యార్థులు పోచమ్మ తల్లికి బోనం సమర్పించారు.ఈ సందర్భంగా ఈ సంవత్సరం అమ్మవారి దీవెనలు విద్యార్థులు, ఉపాధ్యాయులపై మెండుగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ కరస్పాండెంట్ కర్ణసాగర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాయన్న, ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఈ సందర్భంగా బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## పరిసరాల పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గుర్తించాలి...

- పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** ప్రజలు అపరిశుభ్రత బారిన పడకుండా పరిసరాల పరిశుభ్రత ధ్యేయంగా పెట్టుకొని పనిచేస్తున్న పరిశుద్ధ కార్మికులను ప్రతి ఒక్కరు గుర్తించి వారిని అభినందించాలని పిఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని కూకట్పల్లి (పార్ట్), వివేకానంద నగర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ డివిజన్ల పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బందికి వివేకానంద నగర్ లోని తన క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ లతో అరికెపూడి గాంధీ కలిసి పిపిఇ కిట్లను పారిశుధ్య సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది తల్లిదండ్రులతో సమానం అని , కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో వారి సేవలు మన పరిసర ప్రాంతాలను, కాలనీలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతు కాలనీలలో ప్రశాంత వాతావరణం కల్పించుట కోసం పని చేస్తున్నారని కొనియాడారు. ఎప్పటికప్పుడు రోడ్లను శుభ్రంగా చేస్తూ నిత్య శ్రామికులుగా పనిచేస్తున్నారని పరిసరాల పరిశుభ్రతే ధ్యేయంగా పనిచేస్తారని వారి సేవలను గుర్తించి గౌరవించాలన్నారు. పారిశుధ్య కార్మికుల జీతాలు పెంచాడమే కాకుండా వారి ఆరోగ్యము కూడా మన బాధ్యత అని పారిశుధ్య కార్మికులను,ఎంటమాలజీ, పారిశుధ్య సిబ్బంది ని కాపాడుకోవాలనే ధ్యేయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహృదయంతో ఆరోగ్య పరిరక్షణకు పిపిఇ కిట్లను పారిశుధ్య సిబ్బందికి అందచేయడం జరిగినదని పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య భద్రతే మన భద్రత అని గాంధీ తెలియచేసారు. పంపిణీ చేసిన పిపిఈ కిట్ల బ్యాగ్ లలో రెయిన్ కోర్ట్ , టోపి మాస్క్ లు , శాని టైజర్లు , కొబ్బరి నూనె ,సబ్బులు ,షూస్ ,హాండ్ గ్లౌస్ లు వంటి 11 రకాల వస్తువులు ఉంటాయని, వీటిని సద్వినియోగ పర్చుకొని విధి నిర్వహణ లో ఆరోగ్యము గా ఉండాలని ఆయన తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య సూపర్ వైజర్ మనోహర్ రెడ్డి, సంజీవ రెడ్డి, నాయినేనీ చంద్రకాంత్ రావు, దొడ్ల రామకృష్ణ గౌడ్, మోజేశ్, చంద్రమోహన్ సాగర్, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ






**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టడమే లక్ష్యంగా అశ్వారావుపేట నియోజకవర్గంలో అర్హులైన ప్రతిలబ్ధిదారునికి రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ములకలపల్లి మండలంలోని రైతువేదిక వద్ద రేషన్‌కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే జారె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం పట్ల ఎంతగా కట్టుబడి ఉందో మళ్లీ ఒకసారి చాటిచెప్పిందని ఇందులో భాగంగానే నూతనంగా మంజూరైన కొత్త రేషన్ కార్డులను స్వయంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఎంతో కాలంగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న అనేక మంది పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరగడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే మూడు సంవత్సరాలలో మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తామని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రముఖ బిల్డర్ మిర్యాల ప్రీతం పుట్టినరోజు వేడుకలు...

- ముఖ్యఅతిథిగా పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ప్రముఖ బిల్డర్ మిర్యాల ప్రీతం పుట్టినరోజు వేడుకలు శనివారం చందానగర్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బండి రమేష్ శాలువాతో సత్కరించి ప్రీతంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆశీర్వదించారు.

## గాంధీభవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న బండి రమేష్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు శనివారం గాంధీభవన్లో ముఖ్యమంత్రిని విమర్శించిన టిఆర్ఎస్ నేత కేటీఆర్ పై విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు రాష్ట్ర నాయకులతో టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## శంకర్‌పల్లిలో ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆపాలని, ఎంఎంటీఎస్ రైలును పొడిగించాలని రైల్వే మంత్రికి స్థానిక బిజెపి నాయకుల వినతి



**శంకర్‌పల్లి తెలుగు వెలుగు:** శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ కు శనివారం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ విచ్చేశారు. ఈ సందర్భంగాశంకర్‌పల్లి రైల్వే స్టేషన్ లో పలు రైళ్లను ఆపాలని కేంద్ర మంత్రులు వారు కోరారు. 1) ట్రైన్ నెంబర్ 17319 హుబ్లీ జంక్షన్ నుండి హైదరాబాద్ వెళ్లే రైలు2) ట్రైన్ నెంబర్ 18520 ముంబై ఎల్.టి.టి నుండి విశాఖపట్నం జంక్షన్ రైలు3) ట్రైన్ నెంబర్ 12750 బీదర్ నుండి మచిలీపట్నం4) ట్రైన్ నెంబర్ 17320 హైదరాబాద్ నుండి హుబ్లీ జంక్షన్ రైలు5) ట్రైన్ నెంబర్ 18519 విశాఖపట్నం జంక్షన్ నుండి ముంబై రైలు6) ట్రైన్ నెంబర్ 12749 మచిలీపట్నం నుండి బీదర్ రైళ్లను ఆపాలని, ఎంఎంటీఎస్ రైలు లింగంపల్లి నుండి శంకర్‌పల్లి వరకు పొడిగించాలని వారు కోరారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్టు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ భవనం పైనుంచి పడి పదో తరగతి విద్యార్థి మృతి....





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరి లింగంపల్లి:** మియాపూర్ పరిధిలోని మధురానగర్‌లో ఉన్న సెయింట్ మార్టిన్ స్కూల్‌లో విషాదం చోటు చేసుకుంది. పాఠశాల భవనం నాలుగో అంతస్తు పైనుంచి ప్రమాదవశాత్తు కిందపడి పదో తరగతి చదువుతున్న రిజ్వాన్ (15) అనే విద్యార్థి మృతి చెందాడు. ఈ సంఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. పాఠశాల భవనం పైనుంచి కిందపడిన రిజ్వాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. అయితే, చికిత్స పొందుతూ రిజ్వాన్ మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ ఘటనతో పాఠశాల యాజమాన్యం, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులలో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ సంఘటనపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదం ఎలా జరిగింది, ఎవరైనా నిర్లక్ష్యం ఉందా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. విద్యార్థి మృతికి గల కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మోకిలలోని శ్రీ ఆర్యభట్ట పాఠశాలలో బోనాలు వేడుకలు




మోకిలలోని శ్రీ ఆర్యభట్ట పాఠశాల బోనాలు పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులు పాఠశాల నుండి ఆలయం వరకు ఊరేగింపులో పాల్గొన్నారు. పోతురాజు మరియు మహంకాళి దేవతలను చిత్రీకరిస్తూ, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి, పండుగ స్ఫూర్తిని పెంచారు. ఈ వేడుకలు సాంప్రదాయ సంగీతం, నృత్యం మరియు ఉత్సవాలతో తెలంగాణ యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించాయి. విద్యార్థులు సాంప్రదాయ బోనాలు నృత్యాలను ప్రదర్శించారు మరియు పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల పువ్వులు, ఆకులు మరియు సాంప్రదాయ అలంకరణలతో అలంకరించారు. "మా పాఠశాలలో బోనాలు జరుపుకోవడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఈ పండుగ తెలంగాణ సంస్కృతిలో అంతర్భాగం, మరియు దీనిని మా విద్యార్థులకు మరియు సమాజా నికి ప్రదర్శించడం మాకు గర్వకారణం" అని ప్రిన్సిపాల్ బి. రవి మరియు డైరెక్టర్ జి. రమేష్ అన్నారు.



## అంగరంగ వైభవంగా దుర్గమ్మ జాతర

- పాల్గొన్న టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ డైనమిక్ లీడర్ తూర్పు జయప్రకాష్ రెడ్డి



**సదాశివపేట జులై 19 తెలుగు వెలుగు ప్రతినిధి:** ఆషాఢ మాస ఉత్సవాలలో భాగంగా సదాశివపేట లోనిదుర్గమ్మ సన్నిధిలో జగ్గారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం మాట్లాడుతూ వర్షాకాలం మొదలైనప్పటి నుండి వానలు పడక పొంవడంతో రైతులు దిగాలుగా ఉన్నారని దుర్గా మాతా కృపతో ఈ రోజు వర్షం పడుతున్నందుకు ఆనందంగా ఉందని అన్నారు పోతురాజు తో నృత్యం చేస్తూ యువతను ఉర్రూతలూగించారు ఇట్టి కార్యక్రమం లో పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు పట్టణ ప్రజలు మహిళా లు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది

## జర్నలిస్టు కారు అద్దాలను ధ్వంసం చేసిన దుండగున్ని తక్షణమే అరెస్ట్ చేయాలి

- షాద్ నగర్‌లో స్నేహపూరిత వాతావరణం నెలకొల్పాలి
- బీఆర్ఎస్ యువనాయకులు గుండు అశోక్



షాద్ నగర్ పట్టణానికి చెందిన జర్నలిస్ట్ ఖాజా పాషా కారు అద్దాలను ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేసి కఠినంగా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ యువనాయకులు గుండు అశోక్ పోలీసులను కోరారు. మీడియా వ్యక్తులకు సంబంధించిన ఆస్తులపై దాడులు పాల్పడడం హేయమైన చర్య అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. జర్నలిస్టులపై దాడి చేయడం అప్రజాస్వామికమని, ఖాజా పాష కారు అద్దాలను ధ్వంసం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మరో మారు ఈ తరహా ఘటనలు షాద్ నగర్ నియోజకవర్గంలో చోటు చేసుకోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని కోరారు.

# వార్షిక తనిఖీలలో భాగంగా సంగారెడ్డి పట్టణ పోలీసు స్టేషన్‌ను ఇన్స్పెక్షన్ చేసిన జిల్లా ఎస్పీ

**• పోలీసు స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, రికార్డ్స్ మెంటేనేన్స్, సిబ్బంది పని తీరు బాగుంది: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి జిల్లా జులై 19 తెలుగు వెలుగు ప్రతినిధి:** వార్షిక తనిఖీలలో శనివారం నాడు సంగారెడ్డి పట్టణ పోలీసు స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ పట్టణ పోలీసు గౌరవ వందనం స్వీకరించి, సిబ్బంది పరేడ్‌ను పర్యావేక్షించి, స్టేషన్ ఆవరణ పరిసరాలను పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్ ను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలని. ఎవరికీ కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వర్తిస్తూ.. ప్రతి రికార్డును ఆన్లైన్ నందు అప్డేట్ చేయాలని, వర్టికల్ వారిగా రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ (CCTNS)లో నమోదైన కేసుల యొక్క వివరాలను పొందుపరచాలన్నారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ అందుబాటులోనికి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్,



ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సీడీఆర్, సిఇఐఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాల వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహించాలని సిబ్బందికి ఆదేశించారు. స్టేషన్ రికార్డులైన పార్ట్ 1 -5 పెండింగ్ లేకుండా చూడాలని, పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, లాంగ్ పెండిగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సైబర్ నేరాల గురించి, వివిధ స్కూల్స్ కళాశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ నిర్వహించాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి



పాయింట్ ను తనిఖీ చేయాని, అదేవిధంగా డైల్ -100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని, సూచించారు. స్టేషన్ పరిధిలో గల రౌడీ, సస్పెక్ట్, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి రికార్డులలో నమోదు చేసుకోవాలని సుచించారు.సిబ్బందికి డ్యూటీ పరంగా లేదా వ్యకిగతంగా నైన ఎలాంటి సమస్య ఉన్న నేరుగా నన్ను కలవోచ్చని అన్నారు. పోలీస్ స్టేషన్, రికార్డుల మెయింటనెన్స్ బాగుందని ఇన్స్పెక్టర్ రమేష్ మరియు సిబ్బందిని ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. ఈ తనిఖీ లలో ఎస్పి గారి వెంబడి సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ రమేష్, సిసి విజయ్ పవార్ ఉన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ




**సంగారెడ్డి జులై 19 తెలుగు వెలుగు ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో ఘనంగా జరుపుకునే బోనాల పండుగను శ్రీ చైతన్య పాఠశాల సంగారెడ్డి బ్రాంచ్ నందు ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించి నైవేద్యం సమర్పించారు. విద్యార్థులు నృత్యాలతో పోతురాజు వేషాలతో అమ్మవారి దీవెనలు తీసుకున్నారు, బోనం ఎత్తుకొని ఉపాధ్యాయునిలు విద్యార్థులు అమ్మవారికి సమర్పించి మాత ఆశీస్సులు అందుకున్నారు. ఈ వేడుకలో కూకట్పల్లి జోన్ ఏజీఎం శివరామకృష్ణ ఆర్ ఐ పద్మజా ప్రిన్సిపల్ పాండురంగం ప్రైమరీ అకాడమిక్ జోనల్ మంగ వేణి డీన్ రాము ఐపీఎల్ ఇంచార్జ్ సంతోష్ సి బ్యాచ్ ఇంచార్జ్ ప్రమీల ప్రైమరీ ఇంచార్జ్ సునీత మరియు పాఠశాల సిబ్బంది పాల్గొని పండగలు అనేవి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలు అని కొనియాడారు.

# సబ్బండ కులాలు ఏకమవ్వాలి

**• తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ • తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా గుండు ఆంజనేయులు**

తెలంగాణలోని సబ్బండ కులాలు ఏకమవ్వాలని బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తెలంగాణ బీసీ మహాసభ విస్తృత నిర్మాణంలో భాగంగా హైదరాబాదులో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ హాజరయ్యారు. మానపాటి ప్రదీప్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్నికల నిర్వహణ చేశారు. తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ చేతుల మీదుగా రాష్ట్ర కార్యదర్శిగా గుండు ఆంజనేయులు నియామక పత్రాన్ని అందుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా దేవేందర్ ను కార్మిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో మన



ఓటు మనకే అనే నినాదంతో బీసీలను గెలిపించుకునే విధంగా అందరూ కృషి చేయాలని తద్వారా రాజ్యాధికారాన్ని సాధించుకోవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ బీసీలందరూ విద్య ఉద్యోగ ఆర్థిక రంగాలలో రాణించాలని అన్నారు. రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షులు ఏవీఎం శ్రీధర్ వర్మ మాట్లాడుతూ బీసీలలోని సబ్బండ కులాలు ఏకమై అందరూ కలిసికట్టుగా ఉన్నప్పుడే బీసీలకు రాజ్యాధికారం దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా గుండు ఆంజనేయులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు పూర్తి విశ్వాసంతో రాష్ట్ర వ్యాప్తంగా పూర్తిస్థాయి కమిటీలు వేస్తూ బడుగు బలహీన వర్గాలకు బీసీలకు తన వంతు సేవ చేస్తూ బీసీ మహాసభ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బిసి మహాసభ కార్మిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు బీసీ మహాసభ రాష్ట్రవ్యాప్తంగా కమిటీలు వేసి బీసీలు చైతన్యమయ్యే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ మహాసభ రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ కందమూరి బ్రహ్మయ్య , కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు కే కృష్ణాజీ , రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షులు ఏ వీ ఎం శ్రీధర్ వర్మ , రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా భరత్, మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ ,హరిప్రకాష్ గౌడ్ మంజుల, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ





**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** నిరుపేద కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం అనపర్తి ఎమ్మెల్యే కార్యాలయంలో అనపర్తి నియోజకవర్గంలోని 15 మంది పేషెంట్లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అందజేశారు. 15 మంది పేషంట్లకు రూ. 18 లక్షల 12 వేల, 590 విలువ కలిగిన చెక్కులు ఎమ్మెల్యే నల్లమిల్లి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), సీనియర్ నేత మల్లిడి ఆదినారాయణ రెడ్డి, భాస్కర్ రెడ్డి,మామిడిశెట్టి శ్రీను,ఒంటిమి సూర్య ప్రకాష్,ఓగిరెడ్డి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## యువ నేత ఏపీ మిథున్ రెడ్డి మామయ్యను పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి



ఢిల్లీ అధికార ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు(క్రీడలు), మాజీ ఎంపీ ఏపి జితేందర్ రెడ్డి వియ్యంకులు, ఏపి మిథున్ రెడ్డి మామయ్యను జూబ్లీహిల్స్ లోని అపోలో హాస్పిటల్ లో పరామర్శించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. మిథున్ రెడ్డి మామయ్య అయిన రామేశ్వర్ రెడ్డి ఆరోగ్యం క్షీణించడంతో ఆయన జూబ్లీహిల్స్ అపోలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనను పరామర్శించారు ఆయన ఆరోగ్యం గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు..



## 23న విద్యాసంస్థలు బందుకు జయప్రదం చేయండి: ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ

రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్, జూనియర్ కాలేజీలలో నెలకొన్న సమస్యలతో పాటు కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు చేసే ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న విద్యాసంస్థల బందు పిలుపు నిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నేతలు ప్రకటించారు. ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం.పవన్ చౌహాన్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్, రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ పాల్గొని మాట్లాడారు కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. బకాయి ఉన్న విద్యార్థుల స్కాలర్ షిప్లు, ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని




డిమాండ్ చేస్తూ అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలో మౌలిక సదుపాయాలను కల్పించి, ఆర్టీసీ లో విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు సుమేర్ కార్యదర్శి,శివశంకర్ మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో ముగ్గురు అరెస్ట్

**• షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీ నారాయణ • నిందితులు రిమాండ్‌కు తరలింపు**

**• కాంగ్రెస్ నాయకుడు చిలకమర్రి రవీందర్ రెడ్డి కేసు**




షాద్ నగర్ కాంగ్రెస్ నాయకులు చిలకమర్రి రవీందర్ రెడ్డి పై జరిగిన అత్యాయత్నం కేసులో పోలీసులు ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) ఎస్. లక్ష్మీనారాయణ తెలిపారు. ఫరూక్ నగర్ మండలం చిలకమర్రి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు రవీందర్ రెడ్డి పై అదే గ్రామానికి చెందిన బాల్ రెడ్డి, అతని కుమారులు హరికృష్ణ రెడ్డి, శివకృష్ణారెడ్డి అలియాస్ కోటిలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు తెలిపారు. గ్రామంలో ఇటీవలే రవీందర్ రెడ్డితో ఘర్షణ పడగా అతను వారిపై ఫిర్యాదు చేయగా పోలీసులు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆ మరుసటి రోజు గ్రామంలో బోనాలు ఉండడంతో రవీందర్ రెడ్డి గ్రామానికి వచ్చిన సందర్భంగా అప్పటికే అతనిపై కక్ష పెంచుకున్న శివకృష్ణారెడ్డి అలియాస్ కోటి బ్లేడుతో రవీందర్ రెడ్డి గొంతును కోశాడు. నిందితులు ముగ్గురు తండ్రి కొడుకులని ఏసిపి తెలిపారు. దీనిపై బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించినట్లు ఎసిపి లక్ష్మీనారాయణ తెలిపారు. తదుపరి విచారణ ఇంకా కొనసాగుతుందని ఏసీపీ తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీచేసుకోగా లబ్దిదారునికి మంజూరైన చెక్కును అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం అందజేశారు. నియోజకవర్గంలోని దమ్మపేట మండలంలోని అంకంపాలెం గ్రామంలో వగ్గెల ఉర్మిళకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం అదే గ్రామంలో అనారోగ్యంతో మరణించిన కూరం గంగులు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పంచి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్లాగ్ గ్రౌండ్‌లో ఎంవీపీల్ సీజన్ 1 టోర్నమెంట్ లోగో

**- ఆవిష్కరించిన వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్**






వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 19 తెలుగు వెలుగు :క్రీడలు మనిషిలోని దేహ దారుడ్యాన్ని పెంచడమే కాక మానసిక ఉల్లాసాన్ని కూడా ఇస్తాయని వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ అన్నారు. ఈరోజు వికారాబాద్ పట్టణంలోని బ్లాగ్ గ్రౌండ్ లో నిర్వహించిన ఎంవీపీల్ సీజన్ 1 టోర్నమెంట్ లోగో ను చిగుళ్లపల్లి రమేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి అన్నారు. నేటి యువత డ్రగ్స్, గంజాయి లాంటి చెడు అలవాట్లకు బానిసవుతుందని, అలాంటి చెడు మార్గాలలో వెళ్లకుండా క్రీడలకు కూడా సమయాన్ని ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ నెల రోజుల పాటు కొనసాగే ఈ టోర్నమెంట్ ప్రతిరోజు ఉదయం 6 గంటలకు ప్రారంభమవుతుందని అన్నారు. కిరాక్ బాయ్స్, అనంతగిరిపల్లి దగాడ్స్, రెడ్ సి, ఇన్ఫినిటీ క్రికెట్ క్లబ్, కొత్తగాడి 11, లైబ్రరీ టీమ్ లాంటి 6 టీమ్ ల మధ్య టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఒకేసారి వికశించిన 22 బ్రహ్మ కమలాలు..





**• షాద్ నగర్‌లో గుత్తులు గుత్తులుగా బ్రహ్మ కమలాలు**

బ్రహ్మ కమలం ఒక దైవిక పుష్పం. ఇది చాలా అరుదైన పుష్పం.. రాత్రిపూట వికసించి ఉదయానికి వాడిపోయే ప్రత్యేకత దీనికి ఉంది. బ్రహ్మ కమలం మతపరమైన ప్రాముఖ్యం, పౌరాణిక నేపథ్యం ఉంది. ఈ అరుదైన పుష్పం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఆఫీసర్స్ కాలనీలోసునీత, వెంకట్ రెడ్డి దంపతుల ఇంట్లో ఒకేసారి గుత్తులు గుత్తులుగా 22 పుష్పాలు వికశించి చూపరులను ఆకట్టుకుంది. ప్రకృతిలో రకరకాల పువ్వులున్నాయి. అటువంటి పువ్వుల్లో ఒకటి బ్రహ్మ కమలం. ఈ పువ్వులకు హిందూ మత ంలో పువ్వులకు విశిష్ట స్థానం ఉంది. హిమాలయాల్లో కనిపించే ఈ అరుదైన మొక్కను ఇప్పుడు ఇంట్లో కూడా పెంచుకుంటున్నారు. మొగ్గ తొడిగిన తర్వాత రెండు, మూడు వారాలకు ఈ బ్రహ్మ కమలం వికశిస్తుంది. అయితే ఈ అరుదైన పుష్పం రాత్రి సమయంలో మాత్రమే వికశిస్తాయి. ఉదయం వాడిపోతాయి. అయితే బ్రహ్మ కమలాలు వికశించినప్పుడు వచ్చే పరిమళం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. మతపరమైన ప్రాముఖ్యం, పౌరాణిక నేపథ్యం ఉన్న ఈ బ్రహ్మ కమలం ఒకేసారి పదుల సంఖ్యలో వికశించి చూపరులను ఆకట్టుకున్నాయి.సునీత వెంకట్ రెడ్డి దంపతుల ఇంట్లో బ్రహ్మకమలం పుష్పాలు వికసించి ఒకేసారి ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 22 పుష్పాలు విరబూసాయి. గతంలో ఇదే మొక్కకు కొంచెం తక్కువ పుష్పాలు వికశించాయి. ఈసారి మాత్రం పువ్వులు విరగబుశాయి.ఈ పువ్వులు పూచిన ఇంట్లో సమస్యలు తొలగిపోతాయని ఆధ్యాత్మిక నమ్మకం. అయితే రాత్రి సమయంలో పూసే ఈ పువ్వులు సూర్యోదయానికి ముందే వాడిపోతాయి. బ్రహ్మ కమలం వికసించే ప్రదేశం పవిత్రమైనదిగా భావిస్తారు. అందుకనే చాలామంది ఇళ్లలో బ్రహ్మ కమలం మొక్కను పెంచుతారు. ఈ మొక్క ఉన్న ఇంట్లో లక్ష్మీదేవి నివాసం ఉండటంతో పాటు ఆనందం, శాంతి, శ్రేయస్సు లభిస్తాయని నమ్ముతారు. అంతేకాదు బ్రహ్మ కమలం వికసించిన ఇంట్లో అప్పటి వరకూ ఉన్న సమస్యలు తొలగిపోతాయని విశ్వాసం..

# పారిశుద్ధ్య నిర్వహణతో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ : డిప్యూటీ ఎంపీడీవో ఎమ్ఎస్ఎన్ రెడ్డి




**తెలుగు - వెలుగు, తూ.గోజిల్లా బ్యూరో (అనపర్తి):** పారిశుధ్య నిర్వహణ బాగుంటేనే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారని తద్వారా రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దవచ్చని పెదపూడి డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం పారిశుధ్య నిర్వహణపై పెదపూడి మండలం పెదపూడి, పెద్దాడ, కైకవోలు, కుమారప్రియం, గండ్రేడు గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు, పారిశుద్ధ్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, డ్వాక్రా సంఘం నాయకులు, సచివాలయాల అన్ని డిపార్ట్మెంట్స్ సిబ్బంది, వెలుగు అంగన్వాడి మండల స్థాయి అధికారులకు డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యన్నారాయణరెడ్డి పారిశుధ్యం పై వర్క్ షాపు నిర్వహించారు. తడి పొడి చెత్త వేరువేరుగా గృహిణులు ఇచ్చే విధంగా చైతన్య పరచాలని డిప్యూటీ ఎంపీడీవో సూచించారు.డ్వాక్రా, అంగన్వాడి టీచర్లు,ఆశ వర్కర్లు ప్రజలతో మంచి సంబంధాలు ఉన్న సచివాలయ సిబ్బంది రోజుకిమూడు గంటల పాటు టైం కేటాయించి ఆయా గ్రామాల్లో పారిశుధ్యం పై అవగాహన కల్పించాలని డిప్యూటీ ఎంపీడీవో తెలిపారు. అనంతరం పెదపూడి మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో మానవహారం చేసి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర, ప్లాస్టిక్ అంతం అనే విషయం పై ప్రతిజ్ఞ చేశారు. ప్లాస్టిక్ వాడకం నివారించకపోతే భవిష్యత్తులో ప్రజల క్యాన్సర్ బారిన పడటం జరుగుతుందని కావున ప్లాస్టిక్ నిషేధించాలని డిప్యూటీ ఎంపీడీవో ఎమ్ఎస్ఎన్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దాడ, పెదపూడి, కుమార ప్రియం, గండ్రేడు పంచాయతీ కార్యదర్శులు మన్యం శ్రీనివాస చౌదరి,సుంకర వీరాస్వామి, లక్ష్మి నారాయణ,అరుణ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో రైళ్లు ఆపాలని కేంద్రం మంత్రికి వినతి

**రామన్నపేట జూలై 19:** ఆలేరు రైల్వే స్టేషన్ కు విచ్చేసిన కేంద్ర రైల్వే శాఖ మంత్రివర్యులు అశ్విని వైష్ణవ్ ని కలిసి రామన్నపేట రైల్వే స్టేషన్లో నారాయణద్రి ఎక్స్ప్రెస్ ను నిలుపాలని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లపు దుర్గయ్య వినతి పత్రం అందజేశారు తిరుపతికి వెళ్లే భక్తులకు హైదరాబాదుకు వెళ్లే ఉద్యోగులకు విద్యార్థులకు ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కరోనాకు ముందు నారాయణాద్రి ఎక్స్ప్రెస్ ఆగేదని మంత్రి కి తెలియజేశారు కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ గౌడ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దుర్గాపతి లక్ష్మీనారాయణ గౌడ్ పాల్గొన్నారు



# ఘనంగా నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాలు

**• మోషన్ ఒలింపియాడ్ స్కూల్, చందానగర్**





**శేరిలింగంపల్లి, జూలై 19:** చందానగర్‌లోని మోషన్ ఒలింపియాడ్ స్కూల్ ప్రాంగణంలో శనివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో మరియు సాంస్కృతిక వైభవంతో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవంలో విద్యార్థులు పోతురాజు, మహాకాళి వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంప్రదాయ దుస్తుల్లో పరిమళించిన విద్యార్థుల నృత్యాలు, పాటలు, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి.ఈ కార్యక్రమానికి స్కూల్ చైర్మన్ శ్రీ ఉదయ్ రెడ్డి ముఖ్య అతిథి గా విచ్చేశారు, తెలంగాణ లో బోనాల పండుగ యొక్క విశిష్టత గురించి ప్రసంగించారు, పిల్లలను అభినందించారు. స్కూల్ ప్రిన్సిపాల్ సునీత బోనాల పండుగ గురించి వివరంగా వివరిస్తూ, ఇది మన పూర్వీకుల ఆచారాలను తెలియజేసే గొప్ప వేడుక అని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులను బహుమతులతో సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హాజరై పిల్లల ప్రతిభను మెచ్చుకున్నారు. బోనాల వేడుకలు స్కూల్ వాతావరణాన్ని ఓ ఆధ్యాత్మిక మహోత్సవంగా మార్చాయి

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా...

**• బాధితుల కుటుంబాలను పరామర్శించిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ-రాజేందర్ రెడ్డి**

**పెద్దవంగర జులై 19:** మండలం లోని ఆర్ సి తండ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ వెంకన్న ఇటీవల ఆక్సిడెంట్ అవ్వగా వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కుటుంబ సభ్యులు ఎవరైనా ప్రమాదం జరిగితే వెంటనే స్పందించి వారికి మా సహాయ సహకారం అందించడం మా బాధ్యత అని అన్నారుఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హుమ్య నాయక్. మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్. ఉపాధ్యక్షులు రంగు మురళి. ప్రధానకార్యదర్శి పొడిశెట్టి సైదులు. గోపాల్ నాయక్. రవీందర్ రెడ్డి. శ్యామ్. వేణు. నగేష్. పూర్ణచందర్., మహిళ నాయకులు చీలుక దేవేంద్ర., యువజన నాయకులు, బిసు హరికృష్ణ.సోషల్ మీడియా నాయకులు, సమ్మయ్య. మండలం సీనియర్ నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

# చలో గన్‌పార్క్‌ను విజయవంతం చెయ్యండి

**• అమర వీరులకి ఘనంగా నివాళులర్పించిన మహబూబాబాద్ జిల్లా ఉద్యమకారులు..**



**మహబూబాబాద్ జులై 19:** కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ 22వ తేదీ మంగళవారం హైదరాబాదులోని అసెంబ్లీ దగ్గరలో ఉన్న గన్ పార్క్ కు ఉద్యమకారులందరూ కూడా తరలిరావాలని కోరుతూ మహబూబాబాద్ పట్టణంలోని అమర వీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్, రాష్ట్ర కార్యదర్శులు, కండగట్ల జయ, సోమారాపు వీరాస్వామి, మాట్లాడుతూ ఈ నెల 22 వతేదిన హైదరాబాద్ లోని గన్ పార్క్ వద్ద జరిగే తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా లోని 18 మండలాల ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కాంగ్రెస్ మీనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని,1.ప్రతి ఉద్యమకారుని గుర్తించడానికి ఒక ప్రత్యేకమైన కమిటీ వేయాలి.2. ప్రతి ఉద్యమకారునికి 250. గజాల స్థలం ఇవ్వాలి.3. జార?ండ్ తరహాలో ప్రతి ఉద్యమకారునికి ప్రతి నెల 25 వేల పెన్షన్ అందించాలి.4. ప్రతి ఉద్యమకారుని గుర్తింపు కార్డుతో పాటు,ఉచిత బస్సు రైల్వే సౌకర్యాలు కల్పించాలి.5. పదివేల కోట్లతో ఉద్యమకారుల సంక్షేమ బోర్డునే ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల అధ్యక్షులు అడిదేల వీరబద్రం, దండెం వెంకన్న, షేక్ కయూమ్, ఎండి కాషీం, బీమానపల్లి యాదగిరి, బాలమల్లు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ "ం" బ్లాకులో స్వచ్ఛదివస్ కార్యక్రమం




**కడప జూలై 19 :-** స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా.. కలెక్టరేట్ ప్రాంగణంలో అన్ని శాఖల అధికారులు వారివారి బ్లాకుల వద్ద "ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం" అనే థీమ్ తో క్లినింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రారంభించారు. శనివారం ఉదయం "ం" బ్లాకు చుట్టూ.. పరిసరాలన్నింటిని ఆయా శాఖల అధికారులు ఆయా వారివారి కార్యాలయాల పరిసరాలలో స్వచ్ఛందంగా పార, పలుగు పట్టి పిచ్చిమొక్కలను తొలగిం చారు. అన్ని శాఖల వారు స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు. దీంతో బ్లాకు చుట్టూ పరిసరాలన్నింటిని పరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో.. సమాచార పౌర సంబంధాల శాఖ ఎడి పద్మజ, పిఆర్వోలు, ఇంజనీరింగ్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలోని పోలీసు స్టేషన్లలో "స్వర్ణాంధ్రు స్వచ్ఛ దివస్"



**కడప టౌన్ జులై 19:-** జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లు, పరిసరాలలో "స్వర్ణాంధ్రు స్వచ్ఛ దివస్" కార్యక్రమం నిర్వహించారురాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎస్సైలు, సి.ఐ లు, సిబ్బంది పాల్గొని ఆయా పోలీసు స్టేషన్లు, పరిసరాలను శుభ్రం చేశారుచీపుర్లు చేత పట్టి చెత్తా చెదారాన్ని ఊడ్చి అక్కడి నుండీ తరలించారు. పిచ్చి మొక్కలను తొలగించారు. చిన్న చిన్న గుంతలు పూడ్చారు. పోలీసు స్టేషన్ల ఆవరణ, పరిసరాలలో మొక్కలు నాటి నీరు పోశారు.

# ప్రవర్తనా శిక్షణ కార్యక్రమం




**కడప రూరల్ జులై 19:-** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం ఉదయం 11.45 గంటల నుంచి 12.45 గంటల వరకు వల్లూరు ప్రభుత్వ ఏపీ మోడల్ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బాలికలకు మహిళలు మరియు పిల్లలపై జరిగే నేరాలు, ప్రవర్తనా శిక్షణ, మంచి స్పర్శ - చెడు స్పర్శ, పోక్సో చట్టం, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల వాడకం, "శక్తి యాప్" వాడకం మరియు దాని లాభాలు, టోల్ ఫ్రీ మహిళలు/బాలికల సహాయహెల్ప్‌లైన్ నంబర్లు 112, 181, 1098 మరియు 1930 తదితర అంశాలపై వివరించి అవగాహన కల్పించబడింది.ఈ కార్యక్రమానికి సీఐ ఇదురు బాషా సీఐ రోషన్ పెద్ద ఒబన్న ఎస్ఐ, వల్లూరు హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ మరియు సిబ్బంది. హాజరయ్యారు

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం




**కడప జులై 19:-** ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

# పెన్నహొూబిలంలో వేద పాఠశాల ఏర్పాటు చేయాలి

- బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు మూడు కేశవ్ నాయక్
- ఈఓ రమేష్ బాబుకు వినతి పత్రం సమర్పణ



**ఉరవకొండ జులై 19:-** జిల్లాలో ప్రసిద్ధి గాంచిన పుణ్య క్షేత్రమైన పెన్నాహొూబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామీ దేవస్థానం లో తక్షణమే వేద పాఠశాల ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం దేవస్థాన సీనియర్ ఈఓ సాకే రమేష్ బాబుకి రాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు మూడ్ కేశవ్ నాయక్ వినతి పత్రం అందజేశారు. నిత్యం కర్ణాటక,తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్,రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు, పెన్నోబలం లక్ష్మీ నరసింహ స్వామివారి దర్శనం కోసం వస్తుంటారని కేశవ్ నాయక్ పేర్కొన్నారు., దేవస్థానానికి, వేలాదిగా ఎకరాలు భూములు ఉన్నాయని ఆయన తెలిపారు. దేవస్థానంలో ఒక వేదపాఠ శాల, ఆలాగే వృద్ధాశ్రమం అనాధశ్రేమం గోశాల, ఏర్పాటుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ,శ్రీ శైలం దేవస్థానంలో వేద పాఠశాల ఉందని గుర్తు చేశారు. అలాగే పెన్నహొూబిలంలో ఏర్పాటు చేస్తే వృద్ధులకు అనాధలకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. వేద పాఠశాల ఏర్పాటుతో వేదం చదువుకోవటానికి ఎందరో అభ్యాసకులు వస్తారని ఆశాభావాన్ని కేశవ నాయక్ వెల్లడించారు.

# మత్తు పదార్థాల వల్ల భవిష్యత్తు అంధకారం



**కడప జులై 19:-** దేశ భవిష్యత్తును కృంగదీసే మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలిద్దాం మునిసిపల్ హైస్కూల్ (మెయిన్) లో యాంటి డ్రగ్స్ అవేర్ నెస్ కార్యక్రమంలో వక్తల పిలుపుకొందరు మత్తుకు అలవాటు పడి భవిష్యత్తును విచ్ఛిన్నం చేసుకుంటున్నారని, సమాజం లోని ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలను విక్రయించే లేదా వినియోగించు వారి వివరాలను పోలీస్ శాఖ కు అందించి అలాంటి వారిలో మార్పు తీసుకొచ్చేందుకు కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా 'ఈగల్' టీం ఆధ్వర్యంలో కడప నగరంలోని మునిసిపల్ హైస్కూల్ (మెయిన్) లో శనివారం యాంటి డ్రగ్స్ అవేర్ నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఈగల్ అధికారులు మాట్లాడుతూ సమాజంలో యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, పలువురు మత్తు పదార్థాలకు అలవాటు పడి, డబ్బుల కోసం నేరాలు హత్యలకు సైతం పాల్పడుతూ, మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.మీ సమీప ప్రాంతాలలో కానీ, మీరు నివసించే చుట్టుపక్కల ప్రాంతాలలో కానీ ఎవరైనా మత్తు పదార్థాలకు అలవాటు పడ్డట్లు గుర్తించినా లేదా గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం తెలిస్తే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 ద్వారా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు ఎంతో బాధ్యతగా తమ పిల్లలు ఉన్నత మైన స్థాయిలో ఉంటారని కలలుగన్న వారి కలలను కల్లలుగా చేస్తున్నారని, మత్తు పదార్థాల సేవనం వల్ల మైండ్ తో పాటు, విచక్షణా శక్తిని కోల్పోతున్నారని, సామాజిక ,మానసిక, శారీరక, అనారోగ్యాలు, ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతూ సమాజం నుండి దూరమవుతున్నారన్నారు.పోలీసు యంత్రాంగం గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాలు ఏ మూల విక్రయించినా దాడులు నిర్వహిస్తు, రూపుమాపేందుకు కఠిన చర్యలు చేపడుతున్నారని, గంజాయి ఎక్కడెక్కడ ఉందో వాటి మూలాలకు వెళ్లి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రాణాంతకమైన మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు 'నో' చెప్పేలా పోలీస్ శాఖకు సహకరించి యువత బంగారు భవిష్యత్తు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండి ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు తమ వంతు కృషి చేస్తామని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీస్ శాఖకు తెలియ చేస్తానని కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. ప్రధానోపాధ్యాయులు ముబీన్ రెహానా, విద్యార్థులు, ఈగల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రేటర్ రాయలసీమ జిల్లాల పరిధిలో ఏర్పాటు అయినా పరిశ్రమలలో స్థానికులకు 50% శాతం ఉద్యోగాలు ఇవ్వాలని వాటి లో రిజర్వేషన్లు అమలు చేయాలి

- రాష్ట్ర ముఖ్యమంత్రికి డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి




**అనంతపురం జులై 19:-** గ్రేటర్ రాయలసీమ ఉమ్మడి జిల్లాలో ప్రయివేట్, కార్పొరేట్ సంస్థలు నెలకొల్పిన పరిశ్రమలలో స్థానిక చదువు కొన్న అర్హత కలిగిన నిరుద్యోగ యువత కు ఉద్యోగాలు ఇవ్వాలని, వాటి లో రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి చేస్తున్నారు.ఎందుకంటె ఈ ప్రాంతంలో ఏర్పాటు అయినా సిమెంట్, ఉక్కు, వాహనాల తయారు కోసం, సోలార్, విండ్ పవర్ కోసం, సెజ్ లు,ఇతర కంపెనీలకు కేటాయించిన లక్షల ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వం నామినల్ ధర తో ఇవ్వడం జరిగింది.వారికీ ఉచితంగా నీళ్ళు, కరెంట్, ఇతర మౌలిక సదుపాయాలు కూడా ప్రభుత్వంమే కల్పించి పరిశ్రమలు ఏర్పాటు కు సహాయం చేయడం జరిగింది.ఇలాంటి తరుణం లో ఈ ప్రాంతం లో భూములు కోల్పోయిన రైతు లు, పేద మధ్య తరగతి కుటుంబాలకు, బిసి ఎస్టి ఎస్ సి లకు ఇచ్చిన పట్టా భూములను కూడా కోల్పోయిన పరిస్థితి ఉంది. ఇలాంటి పరిస్థితి లో ఆ కుటుంబాలలో చదువుకున్న యువత కు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక ఆ కుటుంబంకు ఉపాధి లేక పనులు లేక వలసలు పోతున్నారు. ఇక ఈ ప్రాంతం లో ఇంజనీరింగ్ చదివి న పిల్లలు డిగ్రీ, పీజీ చదివిన పిల్లలు, ఉన్నత విద్య చదివి వారికి ఎలాంటి ఉద్యోగ అవకాశం లేక ఇతర ప్రాంతాలకు పోయి చాలి చాలని వేతనాలతో కుటుంబాలను పోషించ లేక చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ని చూస్తా ఉన్నాం. ఇంకా కొద్ది మంది ఎలాంటి అవకాశాలు లేక బలవంతపు ఆత్మ హత్యలు కూడా చేసుకొనే పరిస్థితి మనం ప్రతి రోజు చూస్తా ఉన్నాం.ఇలాంటి పరిస్థితి లో ప్రభుత్వం బాధ్యత గా ఆలోచన చేసి రాయలసీమ ప్రాంతం లో ఉన్న కరువు పరిస్థితుల ను, ఇక్కడ రైతు కుటుంబాలు పడుతున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం పరిశ్రమల యాజమాన్యం తో చర్చించి ప్రతి పరిశ్రమలోను స్థానికులకు 50% శాతం ఉద్యోగాలను కేటాయించే విధంగా అనుమతులు ఇచ్చే ముందు గానే ఒప్పందం చేసుకోవాలని, ఇప్పటికే ఏర్పాటు అయినా పరిశ్రమలలో ఉద్యోగాలు స్థానిక యువత కు ఇచ్చే విదంగా ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొని రావాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేస్తున్నాము. ఇది ఒక సామాజిక బాధ్యత గా ముఖ్యమంత్రి ఆలోచన చేయాలని సమాజంలో ఆర్థిక అసమానతలు పోగొట్ట డానికి ప్రభుత్వం కృషి చేయాలని విన్నపం చేస్తూ, వెంటనే ఈ నిర్ణయం అమలు జరిగే విదంగా ముఖ్యమంత్రి క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి.

# వినియోగదారుల హక్కులను కాపాడుకుందాం

- పత్తికొండలో వినియోగదారుల విజిలెన్స్ కమిటీ ఆకస్మిక దాడులు
- నిబంధనలు పాటించని పలువురిపై కేసు నమోదు






**పత్తికొండ జూలై 19:-** వినియోగదారులు వారి హక్కులను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని, వారి వినియోగించే వస్తువులు నాణ్యమైనవిగా వారికి అందించే విధంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా సివిల్ సప్లై అధికారి రాజా రఘువీర్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రాజగోపాల్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం కర్నూలు జిల్లా పత్తికొండలో అన్ని శాఖల అధికారులతో విజిలెన్స్ కమిటీ టీం ప్రత్యేకత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కర్నూల్ రాస్తాలో ఉన్న పెట్రోల్ బంకును, పట్టణంలో ఉన్న కూరగాయల మార్కెట్ను తనిఖీ చేయగా బిఆర్ఎన్ వెజిటబుల్ మార్కెట్లో సరైన నిబంధనలు పాటించని ఎలక్ట్రానిక్ కాంట గుర్తించి అలాగే పాడైపోయిన దాదాపు 25 నుంచి 30 కేజీల కూరగాయలను గుర్తించి పారవేశారు. షాపుపై కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేశారు. అనంతరం అదే మార్కెట్లో ఉన్న మిరపపొడి మిషన్ సైతం తనిఖీ నిర్వహించారు.ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ లేకుండా, నాణ్యత పాటించకుండా మిషన్ నడుపుతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి అతనికి నోటీసులు జారీ చేశారు. అనంతరం గుత్తి రహదారిలో ఉన్న లలిత ఫ్యామిలీ రెస్టారెంట్ తనిఖీ చేసి అక్కడ సైతం ఆహార పదార్థాలు తనిఖీ నిర్వహించారు. డాబా లో ఎలక్ట్రానిక్ కాటాను సీజ్ చేసి నోటీసులు అందజేశారు. అనంతరం ఆదోని రస్తాలో ఉన్న శ్రీరామ హాస్పిటల్ ను తనిఖీ నిర్వహించి ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ నిర్వహిస్తున్న ఆసుపత్రిలో అన్ని సదుపాయాలు సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని వారికి హెచ్చరించారు. అనంతరం పట్టణంలో నీటి సరఫరా అందిస్తున్న ఎస్ఆర్ వాటర్ ప్లాంట్ ను సైతం అధికారులు తనిఖీ చేశారు .ఈ తనిఖీలు వాటర్ ప్లాంట్ కు సంబంధించిన అనుమతి, ఫుడ్ సేఫ్టీ లైసెన్సులు నియమ నిబంధనలు ప్రజలకు కనిపించే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలని హెచ్చరించారు. ఎవరైనా వినియోగదారులకు వారి హక్కులకు భంగం కలిగిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్ , డిప్యూటీ డిఎంహెచ్వో రఘురామిరెడ్డి, తూనికలు కొలతల శాఖ అధికారులు శ్రీరాముడు, శ్రీనివాసులు, గ్రామపంచాయతీ ఈవో నరసింహులు, కన్స్యూమర్ ఫోరం డివిజన్ అధ్యక్షుడు సూరజ్ నబి, రెవెన్యూ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల నందు స్మార్ట్ కిచెన్ ఏర్పాటు

**తొండూరు జులై 19 :-** మండల పరిధిలోని అగుడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సమగ్ర మధ్యాహ్నం భోజన పథకం సంబంధించి స్మార్ట్ కిచెన్ ఏర్పాట్లలో భాగంగా స్థల పరిశీలనకు వచ్చిన నియోజకవర్గ ప్రత్యేక అధికారి జి రాజలక్ష్మి హాజరు కావడం జరిగింది మహిళా సంఘ సభ్యులు ఆమెను ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది. ప్రత్యేక అధికారిని మరియుమహిళా సంఘ సభ్యులు గ్రామ సంఘం అని మేటర్లు ఇనుగులూరు నందు పాల కేంద్రాన్ని సదర్శించి పాలు తూకం రేట్లు పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోఎంపీడీవో విష్ణు ప్రసాద్, స్కూల్ హెడ్మాస్టర్, ఏ పి ఎం మరియు సీసీలు గ్రామ ప్రజలు హాజరు కావడం జరిగింది.



# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర ర్యాలీ




**గాలివీడు జులై 19:-** స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడవ శనివారం సందర్భం గా అన్ని గ్రామ పంచాయతీలలో1.గాలివీడు బాలుర పాఠశాల నుండి బస్ స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయడం జరిగినది.అన్ని పంచాయతీలలో చెత్త దిబ్బను తొలగించడం జరిగినది.ఈ కార్యక్రమంలో గాలివీడు మండల ప్రత్యేక అధికారి టి. వెంకటరత్నం, మండల ప్రత్యేక అధికారి (పిడి , డి డబ్ల్యూ ఎం ఏ అన్నమయ్య జిల్లా), ఎంపిడిఓ కె. చంద్రమౌళీశ్వర్, పి. నాగరాజు , ఎం ఈ ఓ-1 వి. శ్రీనివాసులు ఎం ఈ ఓ-2 జే ఈ(పి ఆర్), జే ఈ(ఆర్ డబ్ల్యూ ఎస్) ,కార్యాలయ పరిపాలన అధికారి యస్. జాబీర్ అహమ్మద్, కార్యాలయ సిబ్బంది, గాలివీడు 1%ఉ%2 సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది...

# అక్రమ నిర్బంధంలో ముగ్గురు యువకులు



**ఉరవకొండ జులై 19:-** ఉరవకొండ మండలం లోని బూదగవి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులను పోలీసులు అక్రమంగా నిర్బంధించారు. మెహరం పండుగ సందర్భంగా వీరు అగ్ని గుండం చుట్టూ వీరు ప్రతిపక్ష ఫోటో పట్టుకొని చిందులు వేశారనే ఆరోపణలున్నాయి. అయితే అధికారు పార్టీకి చెందిన కార్యకర్తలు సైతం చిందులు వేశారు. పదిహేను రోజుల క్రితం జరిగిన సంఘటన ఇది. అయితే ముగ్గురు యువకులను అక్రమంగా ఉరవకొండ పోలీసులు నిర్బంధించారు. వీరిపై ఎలాంటి కేసు నమోదు చేయలేదు. పైగా ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్న ఆహార పానీయాలు లేకుండా ఇబ్బందులకు గురిచేశారు.అరెస్ట్ చేసిన 24 గంటలలోపు మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచాల్సి ఉండగా వ్యక్తుల ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లే విధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారంటూ బాధితులు గగ్గోలు పెట్టారు.

# ఇరువర్గాల మధ్యన ఘర్షణ పతకాక్సలే కారణం

## - దాడి చేసిన వారిని కఠినంగా శిక్షిస్తాం రూరల్ సీఐ వెంకటరమణ



**తొండూరు జూలై 19: -** తొండూరు మండల పరిధిలోని ఇనగలూరు గ్రామములో పాత కక్షలు మళ్ళీ బగ్గుమన్నాయి. ఇనగలూరు గ్రామానికి చెందిన హరి కిషోర్ రెడ్డి సమరసింహారెడ్డి ఇద్దరు అన్నదమ్ములు బైక్ పై పులివెందులకు వెళుతుండగా సైదాపురం గ్రామ సమీపాన ఇనగలూరు గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు వాహనంతో ఢీ కొట్టి వారుకింద పడగానే కర్రలు, రాడ్లతో దాడి చేయడంతో తలపై గాయాలు కావడం జరిగింది. దీంతో తీవ్ర రక్త శ్రావమైన వారి ఇరువురిని పులివెందుల ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడికి వెళ్లిన రూరల్ సీఐ వెంకటరమణ విలేకరులతో మాట్లా డుతూ గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారని వారి వివరాలు తెలుసుకొని బాధితులతో మాట్లాడి కంప్లైంట్ తీసుకొని దాడి చేసినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు వివరించారు.

# మనందరి సహకారంతో పత్తికొండను అభివృద్ధి బాటలో తీసుకెళ్దాం




**పత్తికొండ జూలై 19:-** మనందరి సహకారంతో పత్తికొండను అభివృద్ధి బాటలో తీసుకెళ్దాం అని, స్వచ్ఛత శుభ్రతలో పత్తికొండకు మంచి పేరు తీసుకొద్దామని పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్ కుమార్ అన్నారు. శనివారం కర్నూలు జిల్లా పత్తికొండ పట్టణంలోని గాంధీనగర్ లో స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ అబ్జర్వర్ ఆదినారాయణ పట్టణంలోని కర్నూల్ రోడ్డు నుండి నాలుగు స్తంభాల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రధాన రహదారి పై ఉన్న హోటల్లు, వ్యాపారులకు ప్లాస్టిక్ వాడకుండా పేపర్ తో తయారైన బ్యాగులు వాడాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పత్తికొండ పట్టణంలోని అపారిశుధ్య ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. చెత్త కుప్పల తొలగింపు, తాగు నీటి వసతుల క్లోరినేషన్, మురుగు కాలువలు శుభ్రం చేయాలన్నారు. ఇంటింటా తడిచెత్త - పొడిచెత్త ప్రక్రియ కొనసాగించాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలను చేపట్టాలని ఆదేశించారు. దోమలు నివారణకు ఆయిల్ బాల్స్ ను వినియోగించి మురుగునీరు నిల్వ లేకుండా చూడడంపై దృష్టి పెట్టాలని కోరారు. పత్తికొండ పట్టణంలోని పరిస్థితులు ప్లాస్టిక్ ని వాడకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ప్లాస్టిక్ రహిత పత్తికొండను ఏర్పాటు చేయడమే కోసం ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము దీపిక, ఆర్డీవో భరత్ నాయక్, ఎంపీడీవో , ఈవో నరసింహులు, టిడిపి నాయకులు సాంబశివారెడ్డి, శ్రీనివాసులు, సీఐ జయన్న తదితరులు పాల్గొన్నారు.

# కడప నగర ఈస్ట్ జోన్ విస్తృత స్థాయి సమావేశం




**కడప టౌన్ జూలై 19:-** కడప నగరంలోని ఈస్ట్ జోన్ విస్తృత స్థాయి సమావేశం "బాబు షూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమం శనివారం నాడు ఐఎంఏ హాల్, మున్సిపల్ గ్రౌండ్ సమీపంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని కడప నగర ఈస్ట్ జోన్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి రామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి , మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాషా, కడప నగర మేయర్ కే. సురేష్ బాబు, ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డి, పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప శాసన సభ్యురాలు మరియు ఆమె భర్త శ్రీనివాసులు రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. "వారు మాటలకే పరిమితమై, అభివృద్ధి పనులు మాత్రం శూన్యం," అంటూ ధ్వజమెత్తారు. బుగ్గవంక జంగిల్ క్లియరెన్స్ లో జరిగిన అవినీతిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చాక వెలికితీసేందుకు తాము కట్టుబడినట్లు తెలిపారు.అలాగే, వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలనే మళ్లీ తేదీలు మార్చి కొనసాగిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ప్రారంభమైన పనులకు ప్రస్తుతం రిబ్బన్ కటింగ్ చేయడం హాస్యాస్పదమని విమర్శించారు. కడపలో ఎక్కడ చూసినా భూ కబ్జాలు, అవినీతి, మట్టి మాఫియా, ప్రజల మీద దౌర్జన్యాలు కడప నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.కడప శాసన సభ్యురాలు చుట్టూ ఉండేవాళ్లంతా భూ కబ్జాలు, అవినీతి చేసే వాళ్లే" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ప్రజల సమస్యలతో సంబంధం లేకుండా, వ్యక్తిగత లాభాలు కోసం పనిచేస్తున్నవారిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ఇప్పుడు కడపలో 'పి4' పేరుతో ప్రజలపై భారం మోపుతూ, వారి నుంచి డబ్బులు దోచుకునే వ్యవస్థ నడుస్తోంది" అని ఆరోపించారు. ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యతను మరిచి, తప్పుడు హామీలు, ఖాళీ గ్యారంటీలతో వారి ఖర్చులపై దండయ్యే పని చేస్తున్నారని మండిపడ్డారు. "పి4 అంటే ప్రజల పైన ప్రయోజనాల పేరుతో పై నుంచి పడే పైసలను కొట్టేసే పద్ధతి" అని ధ్వజమెత్తారు.అదే సమయంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై ధీమా వ్యక్తం చేస్తూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 50కి 50 స్థానాలు గెలుచుకుంటుందని జోస్యం చెప్పారు. పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందైనా అండగా నిలుస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మహిళా నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కీచక లెక్కలు మాస్టర్ సతీష్‌కు తల్లిదండ్రులు దేహశుద్ధి

- విద్యార్థినిలపట్ల వికృత చేష్టలు.
- లెక్కలు మాస్టారు లెక్క తేల్చిన గ్రామస్తులు.
- నిందితుడుపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలి





**ఉరవకొండ జులై 19:-** విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువు విద్యార్థినిల పట్ల వెకిలీ చేష్టలు వికృతి చేష్టలు ఓ గురువుకు తల్లిదండ్రులు దేహశుద్ధి చేశారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం, పెద్ద హొతూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లెక్కలు మాస్టారుగా సతీష్ పనిచేస్తున్నారు. 8, 9,10 తరగతుల్లో చదివే విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించేవారు. విద్యార్థులు గురువు కదా అని సహించారు. ఆ సహనం కూడా హద్దు మీరింది. విద్యార్థులు వెళ్లే వాష్ రూమ్ లో నక్కినక్కి చూసేవారు. అతని ప్రవర్తన పట్ల విసిగి వేసారి పోయిన ఆయా తరగతుల విద్యార్థినులు తమ తల్లిదండ్రులకు ఫిర్యాదు చేశారు. దీంతో తల్లిదండ్రులు శనివారం పాఠశాలలోకి వచ్చి సతీష్ కు దేహశుద్ధి చేశారు. పాఠశాలకు మాయని మచ్చ తెచ్చారని ఆరోపించారు. అంతేకాకుండా అతనిపై వజ్రకరూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడు లెక్కలు మాస్టర్ సతీష్ పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకొని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# సిపిఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి



**దేవనకొండ జూలై 19:-** సిపిఐ కర్నూలు జిల్లా 24వ మహాసభలు ఆగస్టు 9, 10, 11 తేదీల్లో కర్నూలు నగరంలో పెద్ద ఎత్తున జరుగుతున్న సందర్భంగా ఈ మహాసభలకు వందలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల కార్యదర్శి ఎమ్. నరసరావు లు తెలిపారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా నిత్యం కరువు కాటకాలతో సతమతమవుతుందని అన్నారు. ఈ జిల్లా నిత్యం సమస్యలతో విలయతాండవం చేస్తుందని, ఉపాధి దొరకక నిత్యం ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లే దుస్థితి కొనసాగుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రజాప్రతినిధులు ఎన్నికై వివిధ ఉన్నతమైన హోదాల్లో పనిచేసినప్పటికీ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని అన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి లేక విద్యావ్యవస్థ నిర్వీర్యమై వెనుకబాటుతనానికి గురైందని అన్నారు. సాంఘిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను రూపు మాపాలని, ఎన్నో సంవత్సరాల పాటు పేద ప్రజలు ఆదరిస్తున్నారని పీడిత, తాడిత, హరిజన, గిరిజన వర్గాల ప్రజల పక్షాన నిలిచి వేలాది ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ కే ఉందన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా రైతులకు సాగు, తాగునీరుకై సిపిఐ ఉద్యమిస్తుందని అన్నారు. ఇలాంటి తరుణంలో జరుగుతున్న కర్నూలు జిల్లా సిపిఐ మహాసభలలో జిల్లాలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేయాలని, నిత్యం వెనుకబాటు తనానికి గురవు తున్న ఈ ప్రాంతంలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, విద్యా, వైద్యం,ఉపాధి, రైతాంగ, కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఈ మహాసభల వేదికగా తీర్మానం చేసి భవిష్యత్ కార్యాచరణ చేపట్టనున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వై.కండప్ప, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సి. కృష్ణ, సిపిఐ మండల నాయకులు వీరంజి, ప్రసాద్, నాగన్న, అనుమప్ప, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎం. రామాంజి, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కే. భాస్కర్, ప్రజా సంఘాల నాయకులు వీరస్వామి, సుబ్బయ్య శెట్టి, అబ్బాస్, మహబూబ్బాషా, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విద్యా విధానంతో ఉన్నత విద్య నిర్వీర్యం

- ఐసా నేతల మండిపాటు



**ఉరవకొండ జులై 19:-** జాతీయ విద్యా విధానంతో ఉన్నత విద్య నిర్వీర్యమైపోయిందని ఐసా నేతలు ఆరోపించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన సదస్సులో వారు పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వేమన, ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు శివ కుమార్ ఉరవకొండ నియోజకవర్గం కన్వీనర్ భీమేష్ మాట్లాడుతూ.. డిగ్రీ కళాశాలలో , విశ్వవిద్యాలయాలలో పూర్తిగా ప్రవేశాలు పడిపోయాయి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దుచేసి రాష్ట్ర విద్య విధానానికి వెళ్లాలన్నారు.రానున్న రోజుల్లో బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్య అనేది అందని ద్రాక్ష వలె మిగిలిపోవడం జరుగుతుంది ఇప్పటికే ఉన్నత విద్యలో జీవో నెంబర్ 77 వల్ల డిగ్రీ పీజీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు పూర్తిగా రియంబర్స్మెంట్ రద్దు కావడం వల్ల అనేకమంది పేద మధ్య తరగతి విద్యార్థులు లక్షలాది రూపాయలను అప్పు చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించడం జరుగుతుంది కాబట్టి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు విద్యార్థులకు హామీ ఇచ్చి ఇప్పటికి హామీని నెరవేర్చడం లేదు ఇలా అయితే రానున్న రోజుల్లో మరింత ఉద్యమాలను ఉధృతం చేసి జీవో నెంబర్ 77ను రద్దు చేసేంతవరకు ఐసా పోరాటాలు కొనసాగిస్తుందని హెచ్చరించారు.ఉరవకొండ నియోజకవర్గం నాయకులు వినయ్, హరి, వంశీ, సూరి, మంజు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీగా సేవలు అందిస్తే ప్రజల గుండెల్లో నిలిచిపోతారు.

- బదిలీ ఉద్యోగులకు ఘన సన్మానం




**ఉరవకొండ జులై 19:-** క్షేత్రస్థాయిలో నిజాయితీగా పార్టీల కతీతంగా వర్గాలకు అతీతంగా ప్రభుత్వ నియమాలను అనుసరించి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సేవలు అందేలాగా కృషి చేస్తే ప్రజల హృదయాల్లో శాశ్వతంగా గుర్తుండి పోతారని అలాంటి సేవలు చేయడంలోనే ఎంతో సంతోషము తృప్తి కలుగుతుందని బంజారా సేవా సంఘం జాతీయ అధ్యక్షులు ఎస్.కె కేశవ నాయక్ పేర్కొన్నారు శనివారం వజ్రకరూరు మండలం రూపా నాయక్ తండా లో బదిలీ అయిన సచివాలయం ఉద్యోగులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు అయింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఏర్పాటు అయిన కార్యక్రమానికి రూపా నాయక్ తండా నంగ్రేర్ నాయక్ ఎస్ కే సుబ్రహ్మణ్యం నాయక్ అధ్యక్షత వహించారు వక్తలు మాట్లాడుతూ సుదీర్ఘకాలం సచివాలయంలో వివిధ రంగాలలో అనేక సేవలందించారని ప్రతి ఉద్యోగికి బదిలీ బదిలీ విరమణ సర్వసాధారణమని అయితే ఎక్కడ విధులు నిర్వహించిన నిజాయితీ అంకితభావంతో సేవలు చేస్తే ఆదర్శవంతులుగా మిగిలిపోతారని పేర్కొన్నారు డిజిటల్ అసిస్టెంట్ హనుమేష్ పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వల్ల మానవాళికి ముప్పు



**కర్నూలు జూలై 19:-** ప్లాస్టిక్ నుండి భూమిని, పర్యావరణాన్ని కాపాడుకుందాం అని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధిద్దామని జిల్లా ఇన్చార్జి ఆఫీసర్ మరియు రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే తెలిపారు.శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కోడుమూరు మండల కేంద్రంలో అంపయ్య సర్కిల్ నుండి ఎంపిడిఓ కార్యాలయం వరకు నిర్వహించిన "ప్లాస్టిక్ కాలుష్యమునకు అంతం" ర్యాలీ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి ఆఫీసర్ మరియు రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పాల్గొన్నారు.అనంతరం ఎంపిడిఓ కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటి, అక్కడే ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా ఈ రోజు "ప్లాస్టిక్ కాలుష్యమునకు అంతం" అనే థీమ్ తో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే విధంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు.స్వర్ణ ఆంధ్ర అంటే బంగారు ఆంధ్ర ప్రదేశ్ అని ఆ దిశగా మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకుంటూ, అంతే పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. ప్లాస్టిక్ వినియోగం ద్వారా వాతావరణ కలుషితం అవుతోందని, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించడానికి మనమంతా అడుగులు వేయాల్సిన అవసరం చాలా ఉందన్నారు.మనం వాడి పడేసిన ప్లాస్టిక్ మన అందరికన్నా చాలా ఎక్కువ కాలం ఈ భూమిలో బ్రతుకుతుందని, అది అంత సులభంగా మట్టిలో కలిసిపోదని, దీని వలన మనకు ఆహారాన్ని ఈ భూమి పాడైపోతుందని, వాతావరణం పాడైపోతుందని ప్రిన్సిపల్ సెక్రటరీ తెలిపారు.ప్లాస్టిక్ వ్యర్థాలు భూములో ఎక్కువగా ఉండటం వల్ల చెట్ల పెరుగుదల కూడా బాగా ప్రభావితం అవుతుందన్నారు.అలాగే భూమి యొక్క సారం కూడా తగ్గిపోతుందని, పంటలు కూడా సరిగ్గా పండని రోజులు కూడా రావచ్చునన్నారు. పర్యావరణంలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువ అవటం వలన మైక్రో ప్లాస్టిక్ రూపంలో ప్రాణుల్లోకి చేరే పరిస్థితి ఉందన్నారు.ప్లాస్టిక్ సముద్రంలోకి వెళ్ళినప్పుడు మెరైన్ లైఫ్ అంతా కూడా ప్రభావితం అవుతుందన్నారు.జీవ పరిణామంలో భాగంగా ఈ మైక్రో ప్లాస్టిక్ అనతి కాలంలోనే మన శరీరంలో కూడా చేరి, అనారోగ్య సమస్యలు తెచ్చుకుంటామన్నారు.50 సంవత్సరాల క్రితం క్యాన్సర్ అనే వ్యాధి మనం ఎప్పుడు వినలేదని, గతంలో ఎన్నడు లేని విధంగా ప్రస్తుతం కాన్సర్ హాస్పిటల్ లు వెలిశాయని, మన చుట్టూ ఇంతమంది క్యాన్సర్ బారిన పడిన వ్యక్తులు లేక కుటుంబాలు ఉన్నాయన్నారు. వాతావరణంలో మార్పులు, కలుషితమైన ఆహారం తీసుకోవడం ఇందుకు కారణం అన్నారు.ఈ కాలుష్యాన్ని మనమే చేస్తూ మనం దాన్ని ఇంకా ఇంకా ఎక్కువ చేసే పరిస్థితి కనిపిస్తోందన్నారు.మన తాతలు, పెద్దలు పర్యావరణాన్ని కాపాడి, మంచి గాలిని, మంచి నీటిని మనకు ఇచ్చినప్పుడు మనమందరం కూడా అదే బాధ్యతను తీసుకుని మన భావితరాలకు కూడా అలాంటి సదుపాయాన్ని, అలాంటి జీవన ప్రమాణాలను ఇవ్వడం మన బాధ్యతగా తీసుకోవాలన్నారు.. ఈ భూమిని కాపాడుకుందాం, పర్యావరణాన్ని కాపాడుదాం ప్లాస్టిక్ నిషేధిద్దామన్నారు.ప్లాస్టిక్ ను రెడ్యూస్, రీసైకిల్, రీ యూజ్ తో పాటు రెఫ్యూజ్ (తిరస్కరించే) పరిస్థితి రావాలన్నారు.ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్ తయారు చేసిన వారిని ప్రిన్సిపల్ సెక్రెటరీ అభినందించారు.ఇలాంటి వాటిని ప్రోత్సహించాలని ఆయన పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ జనవరి నుండి దాదాపుగా 7 నెలలుగా ప్రతి మూడవ శనివారం ను స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం పేరిట వివిధ రకాల కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా చేస్తున్నామన్నారు. ఒక్కొక్క నెల ఒక్కొక్క థీమ్ తో కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మన జిల్లా ప్రతిసారి టాప్ టెన్ లో ఉంటోందన్నారు.కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్ , జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు.అనంతరం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞను ప్రజలతో చేయించారు.. జిల్లా ఇన్చార్జి ఆఫీసర్ మరియు రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ క్లాప్ మిత్రలకు సన్మానం చేశారు.. సమావేశంలో డీపీఓ భాస్కర్, కోడుమూరు తహసిల్దార్ నాగరాజు, ఎంపిడిఓ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలోని పాత భవనాలను భక్తుల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలి

**- టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులకు ఆదేశం**



**తిరుమల జూలై 19:-** తిరుమలలోని పాత భవనాలను భక్తుల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్ది ఉపయోగంలోకి తీసుకురావాలని టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలలో నిరుపయోగంగా ఉన్న అన్నపూర్ణ క్యాంటీన్ భవనాన్ని అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా భవన పరిస్థితిపై ఆరా తీస్తూ మరమ్మతులు చేయడం లేదా ఆ ప్రాంతంలో కొత్త భవనాన్ని నిర్మించడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు. అంతకుముందు హెచ్ వీడీసీ, బాలాజీ నిలయం, తిరుమల మందిరం(ఆంధ్రో రెస్ట్ హౌస్) విశ్రాంతి భవనాలను పరిశీలించి పరిస్థితిని బట్టి మరమ్మతులు, పునర్నిర్మాణంపై కార్యాచరణ రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో టీటీడీ సీఈ సత్య నారాయణ, ఈఈ వేణు గోపాల్, డిప్యూటీ ఈవో భాస్కర్, పంచాయతీ , రెవెన్యూ డిప్యూటీ ఈవో వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా రాయలసీమకు అన్యాయం

- ఒంగోలులో జరిగే సిపిఐ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య




**తొండూరు జూలై 19:-** పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలే లక్ష్యంగా జూలై 22 నుండి 24 వరకు బద్వేల్లో జిల్లా మహాసభలు, ఆగస్టు 20 నుండి 25 వరకు ఒంగోలులో రాష్ట్ర మహాసభలు, సెప్టెంబర్ 21 నుండి 24 వరకు చండీగర్ లో జాతీయ మహాసభలు జరగబోతున్నాయని శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన నల్లధనం వెలికితీత, పన్నుల తగ్గింపు, జన్ ధన్ యోజన ద్వారా మహిళల అకౌంట్లో లక్షల జమ, ఏడాదికి 2కోట్ల ఉద్యోగాల కల్పన వంటి వాగ్దానాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యింది. పోరాడి సాధించుకున్న కార్మికచట్టాలను సమూలంగా మార్చి శ్రమజీవులను దోపిడీ చేసేందుకు ద్వారాలు తెరిచింది. వ్యవసాయాన్ని కార్పొరేట్కం పెనీలకు కట్టబెట్టేందుకు యత్నిస్తున్నది. కులగణనపై కుట్రలు చేస్తూ సామాజిక న్యాయానికి సమాధి కడుతున్నది. ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వీర్యంచేసి, ప్రైవేట్ యూనివర్సిటీల పేరుతో అమ్మకానికి పెట్టడమే కాకుండా విద్యార్థుల మెదళ్ళలో మతవిద్వేషాలను చొప్పిస్తున్నది. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుకంపెనీలకు కట్టబెట్టి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దూరం చేస్తున్నది. ఆయుష్మాన్ భారత్కు నిధులు తగ్గించి అందరికీ వైద్యం అందించకుండా యోగా పేరుతో మోసం చేస్తోంది. పౌరసత్వం పేరుతో మైనారిటీలపై, సనాతనం పేరుతో దళితులపై దాడులు, బాలికలపై అత్యాచారాలు, మహిళలపై వేధింపులు పెరిగాయి. ప్రజలు, ప్రజా సమస్యలను పక్కనుబెట్టి కులమతాల పేరుతో భావం, భాష, దేవుడు, దేశభక్తి పేరుతో తిండి, బట్టలపై ఆంక్షలు పెట్టి వైషమ్య రాజకీయాలను చేస్తున్నది. రాజ్యాంగంపై రాద్ధాంతం చేస్తూ, స్వతంత్ర దర్యాప్తు సంస్థలను, ఎలక్షన్ కమీషన్, న్యాయస్థానాలను, మీడియాను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ ప్రశ్నించే పార్టీల, రాష్ట్రాలపై అక్రమ కేసులు పెట్టి ఫెడరల్ స్ఫూర్తిని మంటగలుపుతోంది. జిల్లాలో విస్తారంగా లభ్యమయ్యే ఖనిజనిక్షేపాల ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటుచేస్తే వంద సంవత్సరాలకు సరిపడు ముడిసరుకు అందుబాలులో ఉన్నదని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రత్యక్షంగా 25వేల మందికి, పరోక్షంగా 1లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే కడప ఉక్కుఫ్యాక్టరీ స్థాపన పాలక ప్రభుత్వాల ఎన్నికల హామీలుగా మిగిలాయి తప్ప ఆచరణలో నిర్మాణం జరగడం లేదు. ఏపిఐఐసి పేరుతో సేకరించిన భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన దాఖలాలు కన్పించడం లేదు. జిల్లాలో చెప్పుకోదగ్గ పరిశ్రమలు ఏర్పాటు చేయకపోగా గతంలో బాగా నడిచిన చెన్నూరు చెక్కెర ఫ్యాక్టరీ, ప్రొద్దుటూరు పాలకేంద్రం, పేపర్మిల్, దాణ ఫ్యాక్టరీ, సహకార రంగాలను ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగానే మూతవేయించాయి. నూతన సరళీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రైవేటురంగంలో ఉన్న స్పిన్నింగ్ మిల్లులు, కెమికల్ ఫ్యాక్టరీలు, ఆయిల్ మిల్లులు అనేకం మూతపడ్డాయి. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి (సహజవనరులు, నీళ్లు, కరెంటు, భూమి, రోడ్లు, రైల్వే, ఎయిర్పోర్ట్ అన్నివిధాల అవకాశాలు ఉన్నప్పటికీ) అవకాశవాద, ఆధిపత్య రాజకీయాల మధ్య పాలకుల నిర్లక్ష్యానికి గురవుతున్నది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చందా , జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం, సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకటరములు సిపిఐ నాయకులు ఈశ్వరయ్య, అమీర్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాల లక్ష్యాలను పూర్తి చేయాలి

- వెలుగు డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి
- వేములలో వెలుగు ప్రాజెక్టు సిబ్బందితో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన రాజ్యలక్ష్మి



**వేముల జులై 19:-**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అయినటువంటి పీ.ఎం.ఈ.జి.పి పి మరియు పీ.ఎం.ఎఫ్.ఎమ్.ఈ నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ లక్ష్యాలను పూర్తి చేయాలని వెలుగు డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి ఆదేశించారు.శనివారం ఉదయం వేములలోనీ స్థానిక శ్రీ శక్తి భవన్ నందు వెలుగు డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి వెలుగు ప్రాజెక్టు సిబ్బందితో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.అందులో భాగంగా ఆమె మాట్లాడుతూ..డ్వాక్రా మహిళలతో పెరటికోళ్ల పెంపకం,కిచెన్ గార్డెన్,న్యూట్రి గార్డెన్,ప్రకృతి వ్యవసాయ విధానాలను అనుసంధానం చేసి మెరుగైన స్థిరమైన ఆదాయం కోసం కృషి చేయాలని కోరారు.వార్షిక ఋణ ప్రణాళిక ప్రకారం బ్యాంకు లింకేజీ శ్రీనిధి ఉన్నతి మరియు సామాజిక పెట్టుబడి నిధులను అనుసంధానం చేసి డాక్రా మహిళల యొక్క జీవనోపాదులను పెంపొందించాలని..బహుళ ఆదాయ వనరులను సమకూర్చుకోవడానికి కావలసిన నిధులు మంజూరు చేయాలని సూచించారు.వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు,కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు కోన హరికృష్ణ,జ్యోతి,జైపాల్, నాగేశ్వరి,గంగరాజు, మండల మహిళా సమాఖ్య అకౌంటెంట్ చిన్న రెడ్డి పాల్గొన్నారు.



# అపూర్వ కలయిక

- కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కడప జూలై 19:-** కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కాలేజీలో 1996, 2000 సంవత్సరంలో ఇంజనీరింగ్ పట్టభద్రులై దాదాపు 25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు శనివారం అపూర్వ కలయికగా కలవడం జరిగింది.నగర శివారులోని కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కాలేజీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని పురస్కరించుకొని కాలేజీ యాజమాన్యం ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. వివిధ దేశాలలో ఎక్కడెక్కడో ఉద్యోగాలలో స్థిరపడి ఈ సమావేశానికి వచ్చి ఎన్నో మధురానుభూతులకు వేదికగా నిలిచిన పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ అత్యంతం ఉల్లాసంగా, ఉత్సాహంగా ఎంతో సందడిగా ఈ అపూర్వ కలయిక జరిగింది.. ఈ సందర్భంగా బోలెడన్ని దావోద్వేగా దృశ్యాలు కనిపించడంతోపాటు ఎంతో మధురానుభూతులకు వేదికగా మారింది. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల నిమిత్తం వారు వివిధ ప్రాంతాలకు వెళ్లి స్థిరపడి ఈ కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. తమకు విద్యాబోధన చేసిన గురువులకు సన్మానం చేసి దృశ్యాలవాలతో సన్మానం చేసి జ్ఞాపికలను అందజేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిన ఈ కలయిక జీవితాంతం గుర్తుండిపోయేలా జరిగిందని పూర్వ విద్యార్థులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలేజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), కాలేజీ కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ, ప్రిన్సిపల్ వి ఎస్ ఎస్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి ఎన్ ప్రసాద్, అల్యూమిని డీన్ ప్రొఫెసర్ ఎన్ అమర్నాథ్ రెడ్డి, కాలేజీ యాజమాన్యం, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నీటిని సద్వినియోగ పరుచుకోవడం సమష్టి మన బాధ్యత


- తుంగభద్ర జలాలకు,ప్రభుత్వ విప్,కాలవ గంగపూజ



**బొమ్మనహాల్ జూలై 19:-** బొమ్మనహాల్ మండలంలోకి, శనివారం, ప్రవేశించిన తుంగభద్ర జలాలకు,ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు గంగపూజ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రైతు సకాలంలో పంట సాగుచేసి నీటిని సద్వినియోగపర్చుకోవాలని సూచించారు,నీటి పొదుపు పాటించటం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు,నీటి వృథాతో తోటి రైతులకు సరిపడినంత నీరందక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తు చేశారు,తుంగభద్ర ప్రాజెక్టు పనివాహక ప్రాంతంలో కురిసిన వర్షాల వల్ల ఈసారి ముందే ప్రాజెక్ట్ నిండిందన్నారు,చాలా ఏళ్ల తర్వాత జూలై 20వ తారీకు లోగా నీటిని తీసుకోవడం జరుగుతొందన్నారు. ప్రస్తుత ఏడాది 23 టీఎంసీలు ఎగువ కాలువకు అందనున్నాయన్నారు. భవిష్యత్తులో మంచి వర్షాలు కురుస్తాయని నిపుణులు చేస్తున్న సూచనలతో నీటి వాటా మరింత పెరగవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు,అత్యవసర పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయించామన్నారు,కాలువ బలహీనంగా ఉన్న ప్రాంతంలో సైడ్, బెడ్ లైనింగ్ తో పాటు అండర్ టర్నల్,రహదారి బ్రిడ్జిలను కూడా పూర్తి చేయించామన్నారు,సక్రమ నీటి పంపిణీకి అవసరమైన చర్యలు ప్రభుత్వం తరఫున చేపట్టామన్నారు, కాలువలు నీటి ప్రవాహం తక్కువ రోజులే ఉండవచ్చని,రైతులు ఆ విషయాన్ని గుర్తించి పంటసాగు చేసుకోవాలన్నారు,నీటిని సక్రమంగా వినియోగించుకొని మెరుగైన దిగుబడులు సాధించాలన్నారు,ఈ కార్యక్రమంలో,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండల కన్వీనర్లు,అభిమాన నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు,

## టీటీడీ ఈవో పేరుతో ఫేక్ అకౌంట్

**- భక్తులు అప్రమత్తంగా ఉండాలి: టీటీడీ**



**తిరుమల జులై 19:-** టీటీడీ ఈవో జె. శ్యామలరావు పేరుతో సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ అయిన ఫేస్‌బుక్‌లో గుర్తుతెలియని వ్యక్తులు నకిలీ ఖాతాను సృష్టించి, భక్తులకు సందేశాలు పంపుతూ డబ్బులు కావాలని కోరుతున్నారని టీటీడీ దృష్టికి వచ్చింది. ఇది పూర్తిగా మోసగాళ్ల నకిలీ చర్యగా గుర్తించడం జరిగింది.భక్తులు ఇటువంటి నకిలీ అకౌంట్లకు దూరంగా ఉండాలని, ఎవరికైనా ఇలాంటి సందేహాస్పద సందేశాలు వస్తే వెంటనే టీటీడీ విజిలెన్స్ విభాగానికి చెందిన సెల్ నెం: 9866898630. లేదా టీటీడీ టోల్ ఫ్రీ నెం: 18004254141 కు ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలని కోరడమైనది. భక్తులు కేవలం టీటీడీ అధికారిక వెబ్‌సైట్ www.tirumala.org లేదా సోషల్ మీడియా అధికారిక ఖాతాల ద్వారా వచ్చే సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని విజ్ఞప్తి చేయడమైనది.

# మాయమవుతున్న మానవ విలువలు !

మాయమవుతున్నడమ్మా..మనిషన్న వాడు అన్న చందంగా మన సమాజాం తయారయ్యింది. హత్యలు, హత్యాచారాలు,అకృత్యాలు నిత్యకృత్యం అయ్యాయి. అమ్మాయిలు కనిపిస్తే అయాచారం చేసి చంపేస్తున్నారు. కాలేజీలకు వెళ్లాలంటేనే భయంకర పరిస్థితులు ఉన్నాయి. తోటి విద్యార్థి లేదా పాఠాలు చెప్పే టీచర్లు ఎవరు కాటేస్తారో తెలియని పరిస్థితి ఉంది. అత్యాచారంతో పాటు ఏకంగా హత్యలు చేసేస్తు న్నారు. ప్రతిఘటించినా కిరాతకంగా చంపేస్తున్నారు. మృగాళ్ల రాక్షసప్రవృత్తి మితిమీరి పోతోంది. భర్తలను చంపే భార్య..భార్యలను చంపే భర్తలు..ప్రేమ పేరుతో చంపే కుర్రాళ్లు..ఒంటరిగా వెళ్ళిన అమ్మాయిని కాపుకాసి ఎత్తుకెళు హత్యాచారం చేయడం వంటివన్నీ నిత్యం చూస్తున్నాం. ఉపాధ్యాయ విద్యార్థిని పట్ల ఓ అధ్యాపకుడే వేధింపులకు పాల్పడితే..; కళాశాలకు వెళ్లిన విద్యార్థిని విగతజీవిగా తుప్పల్లో పడి ఉంటే ... మహిళలకు ఇంకేం భద్రత ఉన్నట్లు... భర్తలను వదించుకునే భార్యల క్రమసంఖ్య పెరుగు తోంది. ప్రియుడి మోజుల చంపేవారు కొందరు....ప్రియురాలి కోసం భార్యలను వదిలించుకునే వారు మరికొందరు... ఆస్తుల పంచాయితీల్లో అన్నాతమ్ములమనే భావన పోతోంది. అన్నను తమ్ముడు చంపడమో..తమ్ముడిని అన్నను చంపడమో మామూలు విషయం అయ్యింది. మద్యానికి బానిసలై తల్లిదండ్రులను కడతేరుస్తున్నారు. తల్లులను, తండ్రులను కడతేర్చడానికి వెనకాడడం లేదు. ఇలా దేశంలో ఎక్కడ చూసినా రోజుకు డజన్ల కొద్దీ సంఘటనలు వినాల్సి వస్తోంది. పోలీసులు అన్నా..జైలు అన్నా భయం లేకుండా పోతోంది. కొన్ని రోజులు జైలుకు వెళ్లి వద్దాంలే అన్న ధోరణి కనిపిస్తోంది. జైలుకు వెళతామన్న జ్ఞానం లేకుండా కడతేరు స్తున్నారు. ఇక అత్యార ఘటనలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఇటీవల హైదరాబాద్‌లో ఓ కూతరు ప్రియుడితో కలసి తల్లిని హత్య చేయించింది. వరంగల్‌లో ప్రియురాలు మోజులో పడి భార్యను నిర్లక్ష్యం చేయడంతో ఇటీవల ఓ డెంటిస్ట్ ఆత్మహ్త్యాయ చేసుకుంది. ఇలా ఒకటనికాదు..వందలకొద్దీ అనేక ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. సమాజంలో పడిపోతున్న విలువలు, పెరుగుతున్న విష సంస్కృతికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. కోల్‌కతాలో వరుస హత్యాచార ఘటనలు..ఆందోళన కలిగించాయి. కోల్‌కత్తా లాకాలేజీ విద్యార్థినిపై సహ విద్యార్థుల



అత్యాచారం,ఐఐఎం విద్యార్థినిపై కళాశాల హాస్టల్లోనే అఘాయిత్యం జరిగాయి. బెంగాల్‌లో అధికార పార్టీకి చెందిన విద్యార్థి సంఘం నాయకులు ఈ దుర్మార్గం వెనుక ఉన్నారని వార్తలు వచ్చాయి. గతేడాది ఆగస్టు 9వ తేదీన కోల్‌కతాలోని ఆర్‌జి కర్ హాస్పటల్లో జూనియర్ డాక్టర్ అత్యాచారానికి, హత్యకు గురి కావడం దేశవ్యాప్త ఆందోళనలకు దారి తీసింది. జాతీయ నేర నివారణ విభాగం గణాంకాల ప్రకారం.. దేశంలో రోజుకు 86 అత్యాచారాలు నమోదవుతున్నాయి. ఇందులో 90 శాతం దారుణాలు తెలిసిన వ్యక్తుల ద్వారానే జరుగు తుండడం గమనార్హం. బాధితుల్లో 10 శాతం మంది 18ఏళ్ల లోపు వారు కాగా, 66శాతం మంది 18-30 ఏళ్ల లోపువారు. దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న హత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నారు. దేశంలో,రాష్ట్రంలో విద్యార్థినులపై జరుగుతున్న దారుణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సామాజికంగా, శాంతిభద్రతల పరంగా మన వెనుక బాటుతనాన్ని, పాలకుల నిర్లక్ష్య, నిర్లిప్త ధోరణులను ఎత్తి చూపుతు న్నాయి. చదువుకునే చోట విద్యార్థినులకు తగిన భద్రత కరువైన సంఘటనలు ఇటీవల అనేకం వెలుగు చూశాయి. విద్యా నైపుణ్యాలను అందించి, వికాసానికి తోడ్పాడాల్సిన విద్యాలయ ప్రాంగణాలు కూడా అమ్మాయిల పట్ల అభద్రతా వలయాలుగా మారటం విచారకరం. ఒడిషాలో బిఇడి విద్యార్థిని ... తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న అధ్యాపకుడి మీద ఫిర్యాదు చేసినా యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణం. బాధితురాలి ఆవేదనపై సంబంధిత అధికారులు, పోలీసులు తగు విధంగా స్పందించనప్పుడు - అది వేధించేవాడికి మరింత బలమవుతుంది. ధైర్యాన్ని కూడగట్టుకొని ఫిర్యాదు చేసిన బాధితురాలి ఆత్మస్థయి రాన్ని దెబ్బ తీస్తుంది.ఈ దుస్థితే భవిష్యత్తు లో ఉపాధ్యాయినిగా ఎదగాల్సిన విద్యార్థిని బలన్మరణానికి దారి తీసింది. ఫిర్యాదు చేసినప్పుడు స్పందించని కళాశాల యాజమా న్యంపైనా, అధికారుల పైనా ఒడిశాలో పెద్దఎత్తున నిరసన వ్యక్తమవు తోంది. విద్యార్థి సంఘాలు గురువారం రాష్ట్ర బంద్ పాటించాయి. కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన ఇంటర్ విద్యార్థిని కళాశాలకు వెళ్లి, గండికోటలో అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా కనిపించింది. ఏం జరిగిందో పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది. కొద్ది రోజుల క్రితం కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో పారా మెడికల్ విద్యార్థినులు... తమను ల్యాబ్ అసిస్టెంటు, మరో ముగ్గురు సిబ్బంది లైంగిక వేధింపులకు గురి చేస్తున్నట్టు- ఫిర్యాదు చేశారు. ఏలూరులోని స్పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా కేంద్రంలో క్రీడాకారిణుల పట్ల కోచ్‌లు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు- గత నెలలో వచ్చిన వార్తలు సంచలనం కలిగించాయి. చదువుకున్న చోట, శిక్షణ పొందుతున్న చోట విద్యార్థినులకు రక్షణ లేకపోవటం అత్యంత విచారకరం. తమ మాట వినకుంటే భవిష్యత్తుకు నష్టం కలిగి స్తామన్న బెదిరింపులతో కొంతమంది శిక్షకులు, అధ్యాపకులు, సిబ్బంది వికృత చేష్టలకు పాల్పడడం నిత్య కృత్యంగా మారుతోంది. ఇలాంటి వాటిపై కొద్దిపాటి సమాచారం తమ దృష్టికి వచ్చినా యాజమాన్యాలూ, అధికారులూ తక్షణ చర్యలు తీసుకోవాలి. ఏ పేరుతో ఆలస్యం చేసినా అది దుర్మార్గుల దుశ్చేష్టలకు ఊతమిచ్చినట్టే అవుతుంది. అలాగే, నేర నిరూపణ చేయటంలోనూ పోలీసు యంత్రాంగం తరచూ విఫలమ వుతోంది. సంచలనం కలిగించిన ఆయేషా, రిషితేశ్వరి ఉదంతాలు రెంటిలోనూ నిందితులకు శిక్ష పడలేదు. దర్యాప్తులో చోటు- చేసుకునే వైఫల్యాలు కూడా నేర ప్రవర్తకులకు పరోక్ష ధైర్యాన్నిస్తాయి. ఈ విష సంస్కృతికి అడ్డుకట్ట వేయాలంటే కఠిన శిక్షలు విధాల్సిందే. మరణశిక్షలకు సైతం వెనకాడరాదు. అలాగే చిన్నిప్పటి నుంచే విలువలతో కూడా పాఠ్యాం శాలు బోధించాలి. మన కుటంబ వ్యవస్థ గురించి బోధనలు జరగాలి. హితోపదే శాలకు సంబంధించిన పాఠాలు చెప్పాలి. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లుగా మన పాఠ్యాంశాలను మార్చుకోవాల్సి ఉంది. ఉరుకులు పరుగుల జీవితంలో పిల్లల నడవడిని తల్లదండ్రులు పట్టించుకోవడం లేదు. మళ్లీ మన విద్యావిధానం, విలువలు, సంస్కృతి తదితర అంశాలనో బోధనగా చేర్చి మార్పునకు కృషిచేయాల్సి ఉంది. సమజాంలో టీచర్లు ముందుగా మారాలి. రాజకీయ నాయకులు, మేధావులు ఉత్తమ విద్యావిధానం కోసం పాటుపడాలి. అప్పుడే కొంతయినా మార్పు రాగలదు.



## మావోల సైద్ధాంతిక మార్పు తప్పనిసరి!

మావోయిస్టులు సాయుధ దళాల పంథామార్చుకున్నాయని వస్తున్న వార్తలలో నిజం ఎంతైనా ఉండవచ్చు! కానీ, చత్తీస్‌గఢ్‌లో సామూహిక మానవ హననం కాస్తా తగ్గుముఖం పట్టిన జాడలను బట్టి మనం నిర్ధారణకు వస్తున్నాము. ఎదురుదెబ్బ తగిలినప్పుడు ఏపార్టీనైనా తన వ్యూహాన్ని మార్చుకుంటుంది అందునా విప్లవం పార్టీ అయిన మావోయిస్టు పార్టీ అందుకు మినహాయింపు కాదు. నష్టాలు తగ్గించుకోవడానికి పిఎల్‌జిఎను నలుగురైదుగురు దళాలస్థాయికి కుదించారని, కార్యకర్తలు, నాయకులు ప్రజల్లో కలిసి జీవిస్తున్నారనేది దాని సారాంశం. ఇది మావోయిస్టు కొత్త సిద్ధాంతం ఏమీకాదు! అర్ధవలస, -అర్ధభూస్వామ్య దేశంలో మావో అనుసరించిన ప్రాథమిక వ్యూహాత్మక విధానమే అది. గెరిల్లా పోరాటం! కాకుంటే, మావోయిస్టులే విప్లవ పరిపక్వ స్టేజీలో చేయాల్సిన పిఎల్‌జిఎ ఏర్పాటు ముందే చేయడం, మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎదుర్కొనే వ్యూహం లేకపోవడం మావోయిస్టు పార్టీ నష్టాలకు ప్రధానకారణం.ఎందుకంటే ఈ పాఠం నక్సల్బరీ కాలంనుండి ఎదురవుతున్నదే కాకుంటే, గుణపాఠాలలోనే ఏదో సైద్ధాంతిక సెక్టెరియన్ ఇగో ధోరణి అడ్డువస్తున్నట్లు ఉంది. చత్తీష్‌గఢ్ పరిణామాలు చారిత్రకంగా ఒక్క మావోయిస్టు పార్టీకే కాదు విప్లవ పార్టీలకన్నింటికీ గుణపాఠమే కాల, మాన పరిస్థితులు మార్చ్బిజానికి ప్రధానాంశమే! ఒక అర్ధశతాబ్ద కాలం కఠోర విప్లవదీక్షకు అంకితమై, వ్యవస్థ మార్పునకు సంకేతం అవుతారనుకున్న సిపిఐ (మావోయిస్టు) పార్టీ కేంద్ర కార్యదర్శి నంబాల కేశవరావు తదితరుల మరణం విప్లవోద్యమం కార్యకర్తలకు, అభిమానులకు షాకింగ్ అంశమే ఇప్పుడున్న వ్యవస్థలో సామాజికంగా, రాజకీయంగా మౌలిక మార్పు కోరుకునే ప్రజలకు ఇది అశ నిపాతం లాంటి సంకేతమే! 1970 దశకంలో 200 మందికిపైగా కార్యకర్తలను కోల్పోయిన శ్రీకాకుళం ఉద్యమం తర్వాత ఆ స్థాయిలో పెద్ద సంఖ్యలో విప్లవోద్యమం కార్యకర్తలను నష్టపోయిన సంఘటన తిరిగి దండకారణ్యం లోనే జరిగింది.ఇప్పటి వరకు చత్తీస్‌గఢ్ కేంద్రంగా కొనసాగుతున్న ఆపరేషన్ 'కగార్'లో దండకారణ్యంలో ఇప్పటివరకు 500పైగానే మావోయిస్టు పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులైన గిరిజనులను ఎన్‌కౌంటర్ పేరుతో చంపివేయబడ్డారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు పైకి ప్రకటించకుండానే శ్రీకాకుళం అడవులను రక్తసిక్తం చేస్తే! ఇప్పటి కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలు హోంమంత్రి అమిత్ షా, ప్రధాని నరేంద్ర మోడీ మావోయిస్టులను మట్టుపెడతామనే బహిరంగ ప్రకటన తో మార్చి 2026 తేదీని కూడా డెడ్‌లైన్ కూడా ప్రకటించి దండకారణ్యంలో ఒక రకంగా మావోయిస్టుల ఏరివేత వేటను కొనసాగిస్తున్నారని చెప్పక తప్పదు రాజ్యాంగం ప్రతిపాదించిన జీవించే హక్కును కూడా కాలరాస్తున్నారని హక్కుల సంఘాలు మొత్తుకుంటున్నా, కమ్యూనిస్టు పార్టీ లు ఉమ్మడిగా తెలుగు రాష్ట్రాలలో ఆందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకున్నట్లు లేదు.తాజా పరిస్థితిలోఅనేక మంది గిరిజనులు చనిపోతున్నారు! కనుక కేంద్రం తో చర్చలు జరుపుతామని ఒక అడుగు వెనక్కు వేసి నక్సలైట్లు ప్రకటించినా కేంద్రం తన పట్టు సడలించకుండా మావోయిస్టు పార్టీని వెంటాడి, వేటాడి చంపుతున్నది అందుకు శత్రుదేశం మీద వాడిన విధంగా డ్రోన్లు, హెలికాప్టర్లు వాడుతుంది!

## జిలేబీ, సమోసాలపై హెచ్చరికలా!

ఆరోగ్యకరమైన ఆహారం అలవాట్ల వల్లనే జీవనశైలి చక్కగా సాగుతుంది. తీసుకున్న ఆహారంలో అత్యధిక మోతాదులో నూనెలు, చక్కెర, వినియోగిస్తుండటంతో అనేక రకాల వ్యాధులు దాపురిస్తున్నాయి. ముఖ్యంగా స్థూలకాయం, మధుమేహం, అధిక రక్తపోటు, హృద్రోగాలు సంక్రమించడానికి అతిగా వేపుళ్ళు, చక్కెర, నూనెవంటకాలు, ఉప్పు కారంతో నిండిన స్నాక్స్ వంటివి కారణమవుతున్నాయని నివేదికలు చెబుతున్నాయి. ఇలాంటి ఆహార, పానీయాలు తీసుకోవడం మానకుంటే దేశంలో 44 కోట్ల మంది స్థూలకాయులుగా మారిపోతారని లాన్సెట్ జర్నల్ నివేదిక ఇటీవలనే హెచ్చరించింది. ఈ నేపథ్యంలో అనారోగ్యకర ఆహారపు అలవాట్లపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం కూడా కొన్ని లక్షాలని అమలు చేయడానికి సిద్ధమవుతోంది.ఇదే లక్షంతో నాగపూర్ ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) క్యాంపస్‌లో ఏయే ఆహార పదార్థాలను తీసుకుంటే ఎలాంటి వ్యాధులు వస్తాయో హెచ్చరిస్తూ భారీ పోస్టర్లు, బోర్డులు ప్రదర్శించడానికి సన్నాహాలు మొదలయ్యాయి. సమోసా, జెలేబీ, వడాపావ్, లడ్డూలు తదితర సంప్రదాయ వంటకాలతోపాటు చిరుతిళ్లవల్ల తలెత్తే అనారోగ్య సమస్యల గురించి వివిధ మార్గాల ద్వారా హెచ్చరికలు ముమ్మరంగా ప్రచారం చేయాలని కేంద్ర ఆరోగ్యశాఖ అన్ని ప్రభుత్వశాఖలు, విభాగాలకు ఆదేశాలిచ్చింది. ఈ శాఖ కార్యదర్శి శ్రీవాత్సవ జూన్ 21న వివిధ శాఖలకు లేఖలు రాశారు. మొదట ప్రయోగాత్మకంగా నాగపూర్ ఎయిమ్స్ నుంచి ఈ కేంపైన్ ప్రారంభమవుతుంది. ఈ విధమైన చొరవ రెండు నెలల క్రితం సిబిఎస్‌ఇ చేపట్టింది. సిబిఎస్‌ఇ తన అనుబంధ స్కూళ్లు అన్నిటికీ చక్కెర తక్కువగా ఉండే ఆహార పదార్థాలు పిల్లలు తీసుకునే విధంగా సూచనలతో సుగర్‌బోర్డులు ప్రదర్శించాలని ఆదేశించింది. చక్కెర అధిక శాతం వినియోగించడం వల్ల 2005 2021 మధ్యకాలంలో పురుషుల్లో 15% నుంచి 24% అలాగే మహిళల్లో 12% నుంచి 23% ఊబకాయం పెరిగిందని ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ డేటా వెల్లడించింది. దేశంలోని స్నాక్స్‌లో చక్కెర, నూనె ఏమోతాదులో వాడుతుంటారో స్పష్టం కానప్పటికీ, వీటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో హెచ్చరికల అవసరం ఎంతైనా ఉంది. పొగాకు ఉత్పత్తులపై ఏ విధంగా హెచ్చరికలు ప్రదర్శిస్తున్నారో అదే విధంగా స్నాక్స్‌పై కూడా హెచ్చరికలు అమలు చేయడం తప్పనిసరి.అయితే జిలేబీ, సమోసా తదితర వంటకాల్లో నూనె, చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉంటున్నాయని, సిగరెట్ ప్యాకెట్లపై పెట్టిన హెచ్చరిక బోర్డుల్లాగే ప్రజలకు అవగాహన కల్పించేందుకు బోర్డులు ఏర్పాటు



చేయాలని కేంద్రం ఆదేశించినట్టు వచ్చిన వార్తలను కేంద్రం కొట్టిపారేసింది. సాధారణ ఆరోగ్య సలహా మాత్రమే జారీచేశామని సంబంధిత వంటకాల పేర్లను ప్రస్తావించలేదని స్పష్టం చేసింది. అయితే ఆరోగ్య నిపుణులు చెబుతున్న ప్రకారం జిలేబీ, సమోసా, లడ్డూల్లో అధిక మొత్తంలో నూనె, చక్కెర స్థాయిలు ఉండటం వాస్తవమే. వీటిని మోతాదుకు మించి తీసుకుంటే అనారోగ్యానికి దారితీసే అవకాశాలు ఉన్నాయి. ఉదాహరణకు ఒక గులాబ్ జామ్‌లో దాదాపు నాలుగైదు టీస్పూన్‌ల చక్కెర ఉంటుంది. అదే ఒక సమోసాలో 11 నుంచి 12 గ్రాముల ఆయిల్ ఉంటుందని అంచనా.ఇలాంటి ఆహార పదార్థాలు రోజూ తింటే ఊబకాయం, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ వీటిపై నిషేధం విధించాలన్న ఆలోచన ప్రభుత్వాలకు లేదు. కానీ వీటి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. స్నాక్స్‌పై ఆరోగ్యమంత్రిత్వశాఖ ఇప్పుడు కళ్లుతెరిచి హెచ్చరికలు జారీ చేయడం విస్మయం కలిగిస్తోంది. ఎందుకంటే అనారోగ్యకర ఆహార ప్యాకేజీలపై ప్రజలకు హెచ్చరికలు జారీ చేయాలన్న సంగతే గత కొన్నేళ్లుగా పట్టించుకోవడం లేదు. ఈ ప్యాకేజీల మార్కెట్‌ను క్రమబద్ధీకరించడం కానీ, ప్రకటనలను నివారించడం కానీ ఏవీ జరగడం లేదు. కొవ్వు, చక్కెర, ఉప్పు అత్యధిక స్థాయిలో ఉండే ఆహార పదార్థాల ప్యాకేజీలపై విదేశాల్లో అదనపు పన్నులు విధిస్తూ వినియోగాన్ని తగ్గించ గలుగుతున్నారు.డయాబెటిస్, గుండె జబ్బులు, క్యాన్సర్, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, రక్తపోటు వంటి కామన్ నాన్‌కమ్యూనికబుల్ వ్యాధుల నివారణకు, నియంత్రణకు జాతీయ కార్యాచరణ ప్రణాళిక అమలు చేసినట్టుగానే ఫుడ్‌సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్‌ఎస్‌ఎస్‌ఎఐ) నిబంధనలు కూడా సవరించవలసి ఉంది. ఈమేరకు ఫుడ్ ప్యాకెట్ల కవర్‌పై లేబుళ్లపై ఆయా పదార్థాల పోషక విలువల శాతం వివరిస్తూ హెచ్చరికలు ముద్రించవలసి ఉంది. ఎఫ్‌ఎస్‌ఎస్‌ఎఐ (ప్యాకేజింగ్ అండ్ లేబెల్లింగ్) రెగ్యులేషన్ 2020 లో సవరణలు జరిగాయి. సుప్రీం కోర్టు కూడా ఈఫుడ్ ప్యాకెట్లపై లేబిళ్లు ప్రచురించాలని కూడా ఆదేశించింది. హెచ్‌ఎఫ్‌ఎస్‌ఎస్ (హైలెవెల్స్ ఆఫ్ ఫ్యాట్, సుగర్, అండ్ సాల్ట్) ఫుడ్ అండ్ బెవరేజి ఉత్పత్తులపై లేబిళ్లు ముద్రించాలని, అందులో హెచ్చరికలు సూచించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది.హెచ్‌ఎఫ్‌ఎస్‌ఎస్ అంటే అత్యధిక స్థాయిల్లో కొవ్వు, చక్కెర, ఉప్పు ఉన్నాయని నిర్వచించాల్సి ఉంది. కానీ ఇంతవరకు ఇది ఖరారు కాలేదు సరికదా ఆమోదం పొందలేదు. ఐసిఎంఆర్ఎన్ఐఎన్ అధ్యయనంలో హెచ్చరికల లేబిళ్లు, న్యూట్రీస్టార్ రేటింగ్స్, ఒక మోస్తరు అనారోగ్యకర ఆహార పదార్థాలనైనా వినియోగించేందుకు నిర్ణయం తీసుకోడానికి తోడ్పడ్డాయని తేలింది. అనారోగ్యకర ఆహార పదార్థాల వినియోగాన్ని చట్టపరంగా నియంత్రించే పాలనాపరమైన విధానాలు అమలు కాకుంటే వాటిపై అవగాహన కల్పించడానికి ఎంతగా హెచ్చరికలు ముద్రించినా అవి గుర్తులు గానే మిగిలిపోతాయి తప్ప ఎలాంటి ప్రయోజనం నెరవేరదు.

# ఆసియా కప్ 2025 నుంచి వైదొలగాలని భారత్ నిర్ణయం




మరికొద్ది నెలల్లో జరగబోయే ఆసియా కప్‌పై ఉత్కంఠ నెలకొంది. జులై 24న బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో జరగనున్న ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) వార్షిక సర్వసభ్య సమావేశానికి వ్యతిరేకంగా బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. బంగ్లాలో నెలకొన్న రాజకీయ అనిశ్చితి పరిస్థితులు, ఆ దేశంతో భారత్ సంబంధాలు అంతత మాత్రంగా ఉన్న నేపథ్యంలో ఏసీసీ సమావేశం వేదికను మార్చాలని బీసీసీఐ డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఒకవేళ ఏసీసీ సమావేశ వేదికను ఢాకా నుంచి మార్చకపోతే ఆ మీటింగ్‌లో ఆమోదించిన ఏ తీర్మానాన్ని అయినా బహిష్కరిస్తామని భారత క్రికెట్ బోర్డు స్పష్టం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో ఆసియా కప్ జరగడంపై సందిగ్ధం నెలకొంది.బంగ్లాదేశ్‌లోని ఢాకాలో ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) వార్షిక సర్వసభ్య సమావేశం జులై 24 న జరగనుంది. అక్కడ జరగబోయే ఏసీసీ మీటింగ్ హాజరుకామని ఇదివరకే భారత్ సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే బంగ్లాదేశ్‌తో భారత్ వన్డే, టీ20 సిరీస్‌లను బీసీసీఐ వాయిదా వేసింది. 2026 సెప్టెంబర్ నాటికి పోస్ట్‌పోన్ చేసింది. అంతర్జాతీయ షెడ్యూల్ కఠినంగా ఉండటంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. కానీ బంగ్లాలో రాజకీయ అనిశ్చితి కారణంగా ఆటగాళ్ల భద్రత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.కాగా, ఆసియా క్రికెట్ కౌన్సిల్‌కి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్, ఆ దేశ మంత్రి మొహ్సిన్ నఖ్వీ నేతృత్వం వహిస్తున్నారు. ఆ ఏసీసీ సమావేశం విషయంలో భారత్ పై ఒత్తిడి తీసుకురావడానికి మొహ్సిన్ నఖ్వీ ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ఏసీసీ వేదికను మార్చమని బీసీసీఐ కోరిందని, ఇంకా ఆయన స్పందన రాలేదని సమాచారం."ఏసీసీ సమావేశ వేదిక ఢాకా నుంచి మారితేనే ఆసియా కప్ జరుగుతుంది. ఏసీసీ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ సమావేశం కోసం భారత్‌పై అనవసరమైన ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. వేదికను మార్చమని ఇప్పటికే కోరాం. కానీ ఎటువంటి స్పందన రాలేదు. మొహ్సిన్ నఖ్వీ ఢాకాలో సమావేశాన్ని కొనసాగిస్తే అందులో తీసుకున్న ఏ నిర్ణయాన్నైనా బీసీసీఐ బహిష్కరిస్తుంది" అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది సెప్టెంబర్లో ఆసియా కప్ జరగాల్సి ఉంది. ఈ టోర్నీ నిర్వహించే హక్కులు భారత్‌కు దక్కాయి. ఏసీసీ ఇంకా టోర్నమెంట్ షెడ్యూల్ లేదా వేదికను ప్రకటించలేదు. 2023లో పాక్‌లో ఆసియా కప్ ఆడేందుకు భారత్ వెళ్లలేదు. అప్పుడు భారత్ ఆడే మ్యాచ్‌లు తటస్థ వేదికైన శ్రీలంకలో జరిగాయి. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ కూడా తటస్థ వేదికైన దుబాయ్‌లో జరిగింది.పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌తో భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న క్రమంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఆసియా కప్ టోర్నీ నుంచి వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించినట్లు వార్తలు వచ్చాయి. బీసీసీఐ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా సంస్థలు కథనాలు పేర్కొన్నాయి. దీనిపై ఇప్పటికే ఆసియా క్రికెట్ మండలి (ఏసీసీ)కి భారత బోర్డు సమాచారం ఇచ్చినట్లు సదరు కథనాలు వెల్లడించాయి. తద్వారా ఈ ఏడాది సెప్టెంబరులో జరిగే పురుషుల ఆసియా కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అయిన భారత జట్టు ఆడే అవకాశాలు లేనట్లు స్పష్టం చేశాయి. ఇక, మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ నుంచి కూడా వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించినట్లు కథనాలు వచ్చాయి.ఈ క్రమంలో ఈ వార్తలపై బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వివరణ ఇచ్చారు. ఈ ఊహాగానాలను ఖండించారు. ఆసియా కప్, ఉమెన్స్ ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్‌లో పాల్గొనకూడదని బీసీసీఐ నిర్ణయించినట్లు కొన్ని వార్తా నివేదికలు తమ దృష్టికి వచ్చాయన్నారు. అలాంటి వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలిపారు. ఏసీసీ ఈవెంట్‌లకు సంబంధించి బీసీసీఐ ఎటువంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఈ వార్తా కథనాలను ఊహాజనితమైనవిగా కొట్టిపారేశారు.

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో 'జాతీయ క్రీడా పాలన బిల్లు

## • పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు



సోమవారం నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న జాతీయ క్రీడా పాలన బిల్లు, భారత్ క్రీడా రంగంలో కొత్త శకానికి నాంది పలుకుతుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ఇదొక చారిత్రాత్మకమైన బిల్లుగా అభివర్ణించారు.'ఇప్పుడు ఈ బిల్లు ఆమోదం సజావుగా జరుగుతుందని ఆశిస్తున్నా. ఇంకా రెండు అంశాలు ఉన్నాయి. ఖేలో భారత్ నీతి, యాంటీ డోపింగ్ సవరణ బిల్లు. ఈ రెండు బిల్లులతో కలిపి పార్లమెంట్‌లో చర్చించనున్నాం. సభ్యులంతా కచ్చితంగా చురుకుగా పాల్గొంటారని అనుకుంటున్నా. కొత్త బిల్లు ఆమోదం పొందిన తర్వాత, దేశంలో ఒక కొత్త క్రీడా సంస్కృతికి నాంది పలుకుతుంది. ఇప్పటికే ఖేలో ఇండియా కార్యక్రమం క్రీడలపై అవగాహనను పెంచింది' అని కిరణ్ రిజిజు అన్నారు. 2019 నుంచి 2021 వరకు రెండు సంవత్సరాలు పాటు కిరెణ్ రిజిజు కేంద్ర క్రీడల మంత్రిగా ఉన్నారు. ఇక ఈ బిల్లు జాతీయ క్రీడా సమాఖ్యలు, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్‌లో సుపరిపాలన కోసం స్పష్టమైన చట్రాన్ని రూపొందించడానికి ప్రయత్నిస్తోంది. ఎన్ఎస్ఎఫ్‌లు గుర్తింపు ఇవ్వడం, నిధులు మంజూరు చేయడం వంటి అంశాలు ఈ బిల్లులో ఉంటాయి. అంతేకాకుకండా క్రీడా నిర్వహణదారుల కోసం రెగ్యులేటరీ బోర్డును ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. పరిపాలనా, ఆర్థిక, నైతిక ప్రమాణాల అమలును ఈ నియంత్రణ బోర్డు పర్యవేక్షించనుంది. ఈ బిల్లులో భాగంగా నియంత్రణ బోర్డుతో పాటు నైతిక, వివాద పరిష్కార సంఘాలు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. ఇవి పరిపాలనలో పాదర్శకతను తీసుకురావడమే కాకుండా, క్రీడాకారులు, నిర్వహకుల మధ్య ఎన్నికలు, ఎంపికలు వంటి అంశాలపై తలెత్తే వివాదలను తగ్గించనున్నాయి. అయితే ఈ బిల్లును ఇండియన్ ఒలింపిక్ ఆసోసియేషన్ తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేసింది. ఎన్ఎస్ఎఫ్‌లకు నోడల్ బాడీగా నియంత్రణ బోర్డు ఏర్పడితే తమ హెూదాను దెబ్బతీస్తుందని భావిస్తోంది. ప్రభుత్వ జోక్యం కోసం భారత్‌పై అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సస్పెండ్ చేసే ప్రమాదం ఉందని ఐఓఏ ప్రస్తుత అధ్యక్షురాలు పీటీ ఉషా సూచించారు. అయితే అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీతో సంప్రదింపులు జరిపిన తర్వాతే బిల్లును రూపొందించినట్లు కేంద్రం తెలిపింది. 2036లో ఒలింపిక్స్ నిర్వహణ కోసం భారత్ బిడ్ వేయాలని చూస్తున్న నేపథ్యంలో ఐఓసీ ఉండటం చాలా కీలకమని కేంద్రం భావిస్తోంది.

# మరో రికార్డుపై రూట్ గురి!




ఇంగ్లాండ్ వెటరన్ బ్యాటర్ జో రూట్ మరో అరుదైన ఘనత ముందు నిలిచాడు. ఈనెల 23 నుంచి జరిగే నాలుగో టెస్టులోనే ఈ మైలురాయిని అందుకోవాలని అతని అభిమానులు కోరుకుంటున్నారు. ప్రస్తుతం టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో రూట్ ఐదో స్తానంలో ఉన్నాడు. తను ఇప్పటివరకు 156 టెస్టుల్లో 285 ఇన్నింగ్స్ ఆడి 13,259 పరుగులు చేశాడు. మరో 120 పరుగులు చేస్తే, ఈ జాబితాలో ఏకంగా తను రెండో స్థానానికి ఎగబాకుతాడు. ఈక్రమంలో మాంచెస్టర్ టెస్టులోనే తను ఈ ఘనత సాధించాలని కోరుకుంటున్నాడు. ఇక ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ సిరీస్ లో ఇప్పటి వరకు 258 పరుగులు చేసిన రూట్.. ఎనిమిదో స్తానంలో నిలిచాడు. ఇందులో ఒక సెంచరీ, ఒక అర్ధ సెంచరీ ఉన్నాయి. నాలుగో టెస్టు వేదికైన మాంచెస్టర్ లో రూట్ కి తిరుగులేని రికార్డు ఉంది. ఈ వేదికపై అత్యధిక టెస్టు పరుగులు చేసిన బ్యాటర్ గా రికార్డు నెలకొల్పాడు. ఇప్పటివరకు 11 టెస్టులాడిన రూట్.. 19 ఇన్నింగ్స్ ల్లో 978 పరుగులు చేశాడు. సగటు 65.20 కావడం విశేషం. ఇందులో ఒక సెంచరీ, ఏడు ఫిఫ్టీలు ఉన్నాయి. అత్యధిక స్కోరు 254 కావడం విశేషం. ఇక అత్యధిక పరుగులు చేసిన జాబితాలో భారత మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ టాప్ ప్లేస్ లో నిలిచాడు. తను 200 టెస్టులలో 329 ఇన్నింగ్స్ ఆడి 15, 921 పరుగులు చేశాడు. ఇందులో 51 సెంచరీలు, 68 ఫిఫ్టీలు ఉన్నాయి. సగటు 53.78 కాగా, అత్యధిక స్కోరు 248 నాటౌట్.ఇక లీడింగ్ రన్ స్కోరర్స్ లో రూట్ కంటే ముందు.. నాలుగో స్థానంలో భారత మాజీ కోచ్, దిగ్గజం రాహుల్ ద్రవిడ్ ఉన్నాడు. తను 164 టెస్టుల్లో 13, 288 పరుగులు చేశాడు. అతని తర్వాత మూడో స్థానంలో జాక్వస్ కలిస్ (166 టెస్టుల్లో 13,289 పరుగులు),రెండో స్థానంలో ఆస్ట్రేలియన్ గ్రేట్ రికీ పాంటింగ్ (168 టెస్టుల్లో 13,378 పరుగులు) ఉన్నాడు. తొలుత 31 పరుగులు చేస్తే కలిస్ ను రూట్ దాటేస్తాడు. ఆ తర్వాత మరో 90 పరుగులు చేస్తే పాంటింగ్ ను కూడా రూట్ దాటేయగలడు. అప్పుడు లీడింగ్ రన్ స్కోరర్ లిస్టులో రూట్ రెండో స్తానానికి ఎగబాకుతాడు. అన్నీ అనుకున్నట్లు జరిగి, మాంచెస్టర్ టెస్టులోనే ఈ ఘనత సాధించాలని రూట్ అభిమానులు కోరుకుంటున్నారు. ఇక రూట్ టెస్టు కెరీర్ విషయానికొస్తే ఇప్పటివరకు 156 టెస్టులాడిన ఈ ఇంగ్లీష్ బ్యాటర్.. 285 ఇన్నింగ్స్ లో 13,259 పరుగులు సాధించాడు. ఇందులో 37 సెంచరీలు, 66 ఫిఫ్టీలు ఉన్నాయి. సగటు 50.80 కాగా, అత్యధిక స్కోరు 262 కావడం విశేషం.

# మాంచెస్టర్‌లో చెత్త రికార్డును టీమిండియా చెరివేస్తుందా..?



భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో ప్రస్తుతానికి ఆథిత్య జట్టు 2-1తో ఆధిక్యంలో ఉంది. ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో నాల్గవ మ్యాచ్ జూలై 23 న ప్రారంభమవుతుంది. మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ గ్రౌండ్‌లో ఈ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో భారత జట్టుకు ఇంగ్లాండ్ స్టార్ ఆల్ రౌండర్, కెప్టెన్ బెన్ స్టోక్స్ నుంచి ఇబ్బందులు ఎదురు కానున్నాయి. అతడు ఈ స్టేడియంలో అటు బంతితో పాటు బ్యాట్‌తో కూడా అద్భుతంగా రాణించాడు. మాంచెస్టర్ వేదికగా బెన్ స్టోక్స్ ఆడిన కేవలం 8 మ్యాచ్‌లలోనే 2 సెంచరీలు, 3 హాఫ్ సెంచరీలు సాధించాడు. ప్రపంచంలోని అత్యుత్తమ ఆల్ రౌండర్లలో స్టోక్స్ ఒకడు. బెన్ స్టోక్స్ ఇప్పటివరకు భారత్‌తో జరిగిన సిరీస్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడకపోయినా, తన బౌలింగ్‌తో టీమిండియా బ్యాటర్లను చాలా ఇబ్బంది పెట్టాడు. సిరీస్ లో భారత్‌కు కీలకమైన మాంచెస్టర్ టెస్టులో స్టోక్స్ తలనొప్పిగా మారే అవకాశం ఉంది. ఇది అతడికి అచ్చొచ్చిన మైదానం. మాంచెస్టర్ వేదికగా ఆడిన టెస్టుల్లో బ్యాట్, బంతితో మెరుగ్గా రాణించి రికార్డులు తన పేరిట లిఖించుకున్నాడు.మాంచెస్టర్ మైదానంలో ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ మొత్తం 8 మ్యాచ్‌లు ఆడాడు. స్టోక్స్ 579 పరుగులు చేశాడు. మాంచెస్టర్‌లో అతడు దాదాపు 54 సగటుతో పరుగులు సాధించాడు. 2 మైదానంలో బెన్ స్టోక్స్ రెండు శతకాలు, మూడు అర్ధ సెంచరీలు చేయడంతో భారత జట్టుకు మరో ప్లేయర్ నుంచి వచ్చే టెస్టులో ఇబ్బందులు తలెత్తనున్నాయి. బౌలింగ్ లో ఇక్కడ తక్కువ వికెట్లు తీసినా నిలకడగా బౌలింగ్ చేస్తూ బ్యాటర్లను కట్టడి చేయగలగే సత్తా ఉంది. ఈ సిరీస్‌లో బంతితో రాణించిన స్టోక్స్ మాంచెస్టర్‌లో బ్యాట్, బాల్ రెండింటితోనూ టీమిండియాకు ప్రమాదకారిగా మారే అవకాశం ఉందని మాజీ క్రికెటర్లు, విశ్లేషకులు భావిస్తున్నారు.భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఇప్పటివరకు 3 మ్యాచ్‌లు జరగగా... సిరీస్‌లో ఆతిథ్య జట్టు 2-1తో ఆధిక్యంలో ఉంది. నాల్గవ మ్యాచ్ జులై 23న మాంచెస్టర్‌లో జరగనుంది. భారత జట్టు 89 సంవత్సరాలలో ఇక్కడ ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా గెలవలేదు. ఈ మైదానంలో టీమిండియా ఇప్పటివరకూ 9 మ్యాచ్‌లు ఆడింది. కానీ విజయాన్ని రుచి చూడలేదు. అదే సమయంలో ఇంగ్లండ్ ఈ వేదికగా 4 మ్యాచ్‌లు గెలిచింది. ఐదు మ్యాచ్‌లు డ్రాగా ముగించింది. మరోవైపు సిరీస్ కోల్పోకూడదంటే భారత్ ఈ మ్యాచ్ గెలవడం చాలా అవసరం. ఒకవేళ భారత్ మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్ ఓడిపోతే సిరీస్‌ను కూడా కోల్పోతుంది. చివరి టెస్టులో గెలిచినా ప్రయోజనం ఉండదు. కనుక శుభ్‌మన్ గిల్ సేన కీలకమైన నాలుగో టెస్టులో విజయం సాధించాలని పట్టుదలతో ఉంది. మొదటి మూడు టెస్టుల్లో విఫలమైన ట్రిపుల్ సెంచరీ వీరుడు కరుణ్ నాయర్ పై వేటు వేస్తారని ప్రచారం జరుగుతోంది. అదే కనుక జరిగితే ధ్రువ్ జురెల్ లేక సాయి సుదర్శన్ లలో ఒకరు జట్టులోకి వస్తారు.

# వైభవ్ సూర్యవంశీపై కోహ్లీ ఫ్యాన్స్ ఆగ్రహం..

టీమిండియా అండర్-19 జట్టు ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ తన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. వన్డే సిరీస్‌లో అద్భుతమైన సెంచరీ సాధించి, టెస్ట్‌లోనూ మంచి ఫామ్ కనబరచినప్పటికీ, వైభవ్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు కారణమయ్యాడు. అయితే ఈ సారి అతని ఆట కాదు.. వైభవ్ ధరించిన జెర్సీనే వివాదానికి దారితీసింది.యూత్ టెస్ట్ మ్యాచ్ సందర్భంగా వైభవ్ సూర్యవంశీ మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు వైభవ్ సూర్యవంశీ ధరించిన జెర్సీపై నంబర్ 18 అని ఉంది. యూత్ టెస్ట్ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ జెర్సీ నంబర్ 18 ధరించడం క్రికెట్ అభిమానులలో తీవ్ర ఆగ్రహాన్ని కలిగించింది. ఈ నంబర్ జెర్సీ దిగ్గజ క్రికెటర్ విరాట్ కోహ్లీకి చెందినది కావడమే దీనికి కారణం. విరాట్ కోహ్లీ రిటైర్ అయ్యే వరకు మరెవరూ ఈ నంబర్ జెర్సీ ధరించకూడదని కోహ్లీ ఫ్యాన్స్ తీవ్రంగా మండిపడుతున్నారు. అభిమానులు వైభవ్ 18వ నంబర్ జెర్సీని ధరించడం గమనించగానే.. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున స్పందనలు వెల్లువెత్తాయి. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్ అయిన తర్వాత కూడా, ఈ నంబర్‌ను మరెవరికైనా ఇవ్వడం సరికాదని చాలా మంది యూజర్లు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. కొంతమంది బీసీసీఐని అప్పీల్ చేస్తూ, విరాట్ టెస్ట్ జెర్సీ నంబర్ 18ని రిటైర్ చేయాలని, తద్వారా భవిష్యత్తులో ఏ ఆటగాడు దీనిని ధరించకుండా చూడాలని అన్నారు. భారత టెస్ట్ క్రికెట్‌లో విరాట్ సాధించిన స్థానాన్ని, దాని గుర్తింపును ఎల్లప్పుడూ అలాగే ఉంచాలని అభిమానులు వాదిస్తున్నారు.విరాట్ కోహ్లీ తన అంతర్జాతీయ కెరీర్ మొత్తం జెర్సీ నంబర్ 18ని ధరిస్తూ ఎన్నో రికార్డులు నెలకొల్పాడు. ఈ నంబర్ కోహ్లీకి ఒక ప్రత్యేక గుర్తింపు. అతను టెస్ట్ క్రికెట్, టీ20ల నుండి రిటైర్ అయినప్పటికీ, వన్డేలలో ఇప్పటికీ చురుకుగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో అండర్-19 క్రికెటర్ వైభవ్ అదే నంబర్ జెర్సీ ధరించడం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. అయితే, ఈ విషయమై బీసీసీఐ అధికారికంగా స్పందిస్తూ, అండర్-19, ఇండియా '%ూ%' జట్లకు లేదా డొమెస్టిక్ స్థాయి క్రికెట్‌కు జెర్సీ నంబర్లు కేవలం ఆటగాళ్ల అభిరుచిపైనే ఆధారపడి ఉంటాయని వివరించింది. అంతర్జాతీయ స్థాయిలో మాత్రమే జెర్సీ నంబర్లకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని బీసీసీఐ పేర్కొంది. అయినా కానీ, ఇది కోహ్లీ అభిమానులకు సంతోషాన్ని ఇవ్వలేదు. వారు సచిన్ టెండూల్కర్ జెర్సీ నంబర్ 10ని బీసీసీఐ రిటైర్ చేసిన ఉదాహరణను గుర్తు చేస్తున్నారు. సచిన్ అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్ అయిన తర్వాత, అతని 10 నంబర్ జెర్సీని మరెవరూ ధరించకుండా బీసీసీఐ గౌరవించింది. అదే విధంగా, కోహ్లీ నంబర్ 18 విషయంలో కూడా అదే గౌరవం ఉండాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్ నుండి పూర్తిగా రిటైర్ అయ్యే వరకు, ఈ నంబర్‌ను మరెవరూ ధరించకూడదని అభిమానులు కోరుకుంటున్నారు.ఇక, 14 ఏళ్ల వయసులోనే వైభవ్ సూర్యవంశీ అద్భుత ప్రతిభ చూపిస్తూ డొమెస్టిక్ స్థాయిలో తనదైన గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన యూత్ వన్డేల్లో ఆకట్టుకున్న అతను యూత్ టెస్ట్‌లో తన సత్తా చాటాడు. అలాగే, బౌలింగ్‌లో రెండు కీలక వికెట్లు తీసి,




వికెట్ సాధించిన అతి పిన్న వయస్కుడైన భారత ఆటగాడిగా కూడా రికార్డు సృష్టించాడు. వైభవ్ టాలెంట్‌పై ఎవరికీ సందేహం లేదు. అతను ఒక ఆశాజనకమైన యువ ఆటగాడు. కానీ, కోహ్లీ వారసత్వంతో నాటకీయంగా ముడిపడిన 18 నంబర్ జెర్సీ ధరించడం అవసరమా అనే దానిపై మాత్రం భిన్నాభిప్రాయాలు చెలరేగుతున్నాయి. ఒకవైపు యువ ఆటగాళ్లకు తమకు నచ్చిన జెర్సీ నంబర్లు ధరించే స్వాతంత్ర్యం ఉండాలని వాదిస్తుండగా, మరోవైపు విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాలకు గౌరవం ఇవ్వడం ముఖ్యమని కోహ్లీ అభిమానులు వాదిస్తున్నారు. ఈ వివాదం రాబోయే రోజుల్లో ఎలాంటి మలుపు తిరుగుతుందో చూడాలి.



# ప్రస్తుతం ఫోకస్ మొత్తం సినిమాలపైనే

టాలీవుడ్ లో అతి తక్కువ కాలంలో స్టార్ గా ఎదిగిన హీరోయిన్ శ్రీలీల. అద్భుతమైన నటన, డ్యాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ తో భారీ ఫాలోయింగ్ ను సొంతం చేసుకుంది. వరుస సినిమాలతో దూసుకుపోతోంది. బాలీవుడ్ లోకి కూడా ఎంట్రీ ఇచ్చింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ప్రేమ, పెళ్లి అంశాలపై శ్రీలీల ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.ప్రస్తుతం తన వయసు 24 సంవత్సరాలు మాత్రమేనని... 30 ఏళ్లు వచ్చేంత వరకు పెళ్లి చేసుకోవాలనే ఆలోచన లేదని శ్రీలీల తెలిపింది. ప్రస్తుతం తన ఫోకస్ మొత్తం సినిమాలపైనే ఉందని చెప్పింది. ప్రైవేట్ లైఫ్ గురించి ఆలోచించేందుకు తనకు సమయం లేదని తెలిపింది. తాను నిజంగా రిలేషన్ లో ఉంటే... అమ్మ తమతో ఉండగలదా అని ప్రశ్నించింది. అమెరికా వెళ్లినప్పుడు కూడా అమ్మ తనతోనే ఉంటుందని తెలిపింది. ఇలాంటి పరిస్థితుల్లో తాను ఎవరితో ప్రేమలో పడగలనని ప్రశ్నించారు. ప్రస్తుతం తనకు పెద్ద సినిమాలు వస్తున్నాయని తెలిపింది. ప్రేక్షకుల అభిమానం పొందడమే తన లక్ష్యమని చెప్పింది.

## రామయాణలో పనిచేయడం గర్వంగా ఉంది


### హన్స్ జిమ్మర్‌తో కలసి సంగీతం అందిస్తున్న రహమాన్




నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'రామాయణ' భారీస్థాయిలో తెరకెక్కుతోంది. ఇక 'రామాయణ' రెండు భాగాలుగా విడుదల కానుంది. మొదటి భాగం2026 దీపావళికి, రెండవ భాగం 2027లో విడుదల కానుంది. ఇప్పటికే ఈ చిత్ర ప్రధాన తారాగణం ఖరారైంది. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. రూ.4000 కోట్లతో ఇది తెరకెక్కుతోంది. ఈ సినిమాకు హాలీవుడ్ మ్యూజిక్ దర్శకుడు హన్స్ జిమ్మర్‌తో కలిసి ఏఆర్ రెహమాన్ స్వరాలు అందిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మ్యూజిక్‌పై ఏఆర్ రెహమాన్ ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడారు. ఇంత పెద్ద ప్రాజెక్ట్‌కు ఇలాంటి గొప్ప సంగీత దర్శకుడితో కలిసి పనిచేస్తానని నేనే కాదు.. ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. రామాయణ' మన భారతీయ సంస్కృతి. ఇలాంటి ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం నాకు గర్వంగా ఉంది. అంతా అనుకున్నట్లుగా జరిగి మీ ముందుకు దీన్ని తీసుకురావాలని కోరుకుంటున్నాను. నేను, హన్స్ జిమ్మర్ దీనికోసం ఎన్నో సెషన్‌లు వర్క్ చేశాం. మొదటిది లండన్‌లో, రెండోది లాస్ ఏంజెలెస్‌లో, మూడో సెషన్ దుబాయ్‌లో చేశాం. హన్స్ అన్ని విషయాల్లో నాలానే ఆలోచిస్తారు. మన సంస్కృతిపై ఎంతో గౌరవం ఉంది. తనకు ఏమైనా అర్థం కాకపోతే 'దీన్ని వెస్ట్రన్ స్టైల్‌లో కంపోజ్ చేయచ్చా' అని అడుగుతారు. రామాయణ సినిమా అందరూ ఆశ్చర్యపోయేవిధంగా రానుంది. కచ్చితంగా చరిత్ర సృష్టిస్తుందని రహమాన్ అన్నారు.హన్స్ జిమ్మర్ ఎన్నో హాలీవుడ్ సినిమాలకు సంగీతం అందించారు. 'డ్యూన్', 'ఇంటర్ స్టెల్లార్' వంటి చిత్రాలకు మ్యూజిక్ డైరెక్టర్‌గా తన ప్రతిభతో ఆకట్టుకున్నారు. రెండుసార్లు ఆస్కార్ అవార్డులను, ఐదుసార్లు గ్రామీ అవార్డులను సొంతం చేసుకున్నారు. ఇప్పుడు 'రామాయణ'కు మన లెజెండరీ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆయనతో పాటు వర్క్ చేస్తున్నారు.

## అందం కోసం శస్త్ర చికిత్సలు

అందం పెంచే శస్త్ర చికిత్సలు చేయించుకునేందుకు నటీమణులు వెనకాడటం లేదు. నాటి మేటి కథానాయిక శ్రీదేవి మొదలు నేటితరం నటీమణుల్లో చాలా మంది తమ అందాన్ని పెంచుకునేందుకు అవసరమైన సర్జరీలు చేయించుకున్నారు. ఇప్పుడు శ్రీదేవి నటవారసురాలు ఖుషీ కపూర్ కూడా దీనిపై నిజాయితీగా మాట్లాడటం ఆకర్షించింది. తాను అందం పెంచుకునేందుకు, మరింత ఉత్తమంగా కనిపించేందుకు శస్త్ర చికిత్సలు చేయించుకున్నానని ఖుషి నిజాయితీగా అంగీకరించింది. నేను ఏం చేసానో దానిని నిజాయితీగా ఒప్పుకుంటాను... బహిరంగంగా మాట్లాడతాను! అని చెప్పింది ఖుషి. ఎవరైనా ఏదైనా చేయాలి అనుకుంటే, అది వారి ఇష్టం. తమకు సూటయ్యేది చేయాలి అని కూడా ఖుషీ పేర్కొంది. అందం అవాస్తవంగా ఉంటే దాని ప్రభావం యువతరంపై పడుతుంది. నేను ఇంత అందంగా ఎందుకు కనిపించడం లేదు! అని కూడా కలత చెందుతారు.. అని ఖుషీ పేర్కొంది. అయినా ప్రజలంతా ప్లాస్టిక్ సర్జనీ అని పిలుస్తారనే భయం.. నేను దేనినీ పట్టించుకోను.. అదేమంత పెద్ద విషయం కాదు అని కూడా ఖుషీ గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. ప్లాస్టిక్ సర్జనీ అనే పదం అవమానం. బయటకు వస్తే ద్వేషిస్తారని భయపడతారు.. కానీ ఇదేమీ తప్పు కాదని నేను భావిస్తాను అని ఖుషీ పేర్కొంది. అయితే సర్జరీలు అన్ని సమయాల్లో అందరికీ వర్కవుట్ కావు. అందం పెంచే మందుల తోను ప్రమాదం ఉందని ఇటీవలే అకస్మాత్తుగా మరణించిన నటి షెఫాలి జరివాలా ఉదంతం వెల్లడించింది.





## తెలుగు ప్రేక్షకులందరికీ నా పాదాభివందనాలు: కిరీటి రెడ్డి

పారిశ్రామికవేత్త గాలి జనార్దన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి హీరోగా పరిచయమైన చిత్రం జూనియర్. నిన్న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీలీల, జెనిలియా డిసౌజా, రవిచంద్రన్, రావు రమేశ్, అచ్యుత్ రావు తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి రాధాకృష్ణారెడ్డి దర్శకత్వం వహించారు. సాయి శివానీ సమర్పణలో వరాహి చలన చిత్ర, సాయి కొర్రపాటి ప్రొడక్షన్ బ్యానర్‌లపై రజనీ కొర్రపాటి నిర్మించారు. తెలుగుతో పాటు కన్నడ భాషలో ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, ఈ సినిమాకు తెలుగులో మంచి ఆదరణ లభించడంతో తెలుగు ప్రేక్షకులకు కిరీటి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఒక పోస్టు పెట్టారు. "తెలుగు ప్రేక్షకులందరికీ నా పాదాభివందనాలు. 'జూనియర్'కు వస్తున్న ప్రేమ, ఆదరణను చూస్తుంటే నాకు ఎంతో ఆనందంగా ఉంది. మేము ఎంతో నిజాయితీగా, హృదయపూర్వకంగా ఈ సినిమాను తీశాం. మీకు మంచి సినిమాలు అందించడానికి మేము ఎల్లప్పుడూ శ్రమిస్తూనే ఉంటాం. మీ ప్రేమ, ఆశీర్వాదం ఎప్పటికీ ఇలానే కొనసాగాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను" అంటూ కిరీటి తన పోస్టులో రాసుకొచ్చారు.

## ఓ పోరాట వీరుడి నేపథ్యంతో కథ అల్లాం

### హరిహర వీరమల్లుపై నిర్మత ఎంఎం రత్నం



## డ్రాగన్ బ్యూటీ.. అగ్గిరాజేసే అందం..!

ఒక్క సినిమా హిట్టు పడితే చాలు సినీ పరిశ్రమలో తమ ఫేట్ మారిపోతుంది. అప్పటిదాకా సినిమాలు చేసినా కూడా ఒక్క హిట్ సినిమా వల్ల డజన్ల కొద్దీ ఛాన్స్ లు వస్తుంటాయి. ప్రస్తుతం ఇలాంటి ఫేజ్ లోనే ఉంది డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్. హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి ఇప్పటికే సినిమాలు చేస్తున్నా కూడా అమ్మడు అంతగా పాపులర్ అవ్వలేదు. తెలుగులో ఆల్రెడీ శ్రీవిష్ణుతో అల్లూరి సినిమా చేసింది కయదు లోహర్. ఆ టైంలో అమ్మడిని అసలు ఎవరు పట్టించుకోలేదు. కానీ ప్రదీప్ రంగనాథ్ డ్రాగన్ సినిమా రిలీజైన దగ్గర నుంచి కయదు కనిపిస్తే చాలు హడావిడి చేస్తున్నారు. కయదుకి వచ్చిన ఈ క్రేజ్ ఆమెకు వరుస అవకాశాలు వచ్చేలా చేస్తున్నాయి. డ్రాగన్ సినిమాలో కయదు గ్లామర్ షో కుర్రాళ్లని ఎట్రాక్ట్ చేసింది. కయదు తెలుగులో కూడా మంచి క్రేజ్ సంపాదించింది. ప్రస్తుతం అమ్మడు మాస్ కా దాస్ విశ్వక్ సేన్ తో ఫంకీ సినిమాలో నటిస్తుంది. రవితెజ అనార్కలిలో కూడా ఉందని టాక్. ఐతే ఎలాగు సినిమా ఆఫర్లతో సూపర్ జోష్ లో ఉన్న కయదు అది చాలదు అన్నట్టుగా తన సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో కూడా అదరగొట్టేస్తుంది. అమ్మడి ఫోటో షూట్స్ ఇలా షేర్ చేస్తే అలా వైరల్ అవుతున్నాయి. లేటెస్ట్ గా కయదు లోహర్ చంకీల డ్రెస్ లో తళతళ మెరుస్తుంది. ఈ ఫోటో షూట్స్ కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అగ్గి రాజేస్తున్న అందం.. గుండెల్ని గుచ్చేసే చూపులతో కయదు హృదయాలను మెలిపెట్టెస్తుందని చెప్పొచ్చు. డ్రాగన్ ఒక్క హిట్ తోనే అమ్మడు ఈ రేంజ్ పాపులారిటీ సంపాధించగా ఇక నెక్స్ట్ అమ్మడి ఖాతాలో మరో హిట్ పడితే మాత్రం ఇక తిరుగు లేని క్రేజ్ తెచ్చుకునేలా ఉంది. తెలుగులో మాత్రం కయదుకి మంచి బజ్ ఏర్పడింది.

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ధర్మం కోసం పోరాడే యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. నిధి అగర్వాల్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు, పాటలకు విశేష స్పందన లభించింది. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఆ ఉత్సాహంతో ప్రచార కార్యక్రమాల్లో చిత్ర బృందం జోరు పెంచింది.జూలై 21న హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించబోతున్నారు. అలాగే తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన లెజండరీ నిర్మాత ఎ.ఎం. రత్నం.. సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. 17వ శతాబ్దం నేపథ్యంలో జరిగే కథ ఇది. బయట ప్రచారం జరుగుతున్నట్టుగా ఇది నిజ జీవిత కథ కాదు. ఓ కల్పిత పాత్రను తీసుకొని, దాని చుట్టూ కథ అల్లుకోవడం జరిగింది. హరి హర వీరమల్లు పేరు పెట్టడానికి కారణం ఏంటంటే.. హరి హర అంటే విష్ణువు, శివుడు కలయిక. అలాగే వీరుడిని సూచించేలా వీరమల్లు అని పెట్టాము. నేను 'భారతీయుడు' సహా ఎన్నో భారీ చిత్రాలను నిర్మించాను. అయితే నా సినీ జీవితంలో ఇంత సుదీర్ఘ ప్రయాణం చేసిన సినిమా ఇదే. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. అయితే ఇది పవన్ కళ్యాణ్ గారు డేట్స్ ఇచ్చినంత మాత్రాన వెంటనే పూర్తి చేయగలిగే సాధారణ చిత్రం కాదు. అత్యంత భారీ చిత్రం. సెట్స్, గ్రాఫిక్స్‌తో ముడిపడిన చారిత్రక కథ. అందుకే ఆలస్యమైంది. నేను నిర్మించిన సినిమాల్లో 90 శాతానికి పైగా విజయం సాధించాయి.



ఆ అనుభవంతో చెప్తున్నాను.. హరి హర వీరమల్లు ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. నేను రూపొందించిన ఎక్కువ శాతం సినిమాలు అలాగే ఉంటాయి. జూలై 24 తెల్లవారుజాము నుంచి షోలు వేయాలని మేము భావించాము. కానీ అభిమానులు ముందురోజు రాత్రి నుంచే షోలు వేయాలని కోరుతున్నారు. వారి కోరిక మేరకు జూలై 23 రాత్రి నుంచి షోలు వేసే ఆలోచనలో ఉన్నాము. ఖుషి, బంగారం తర్వాత పవన్ కళ్యాణ్ గారితో చేసిన మూడో చిత్రమిది. పవన్ కళ్యాణ్ గారు జాతీయ నాయకుడిగా ఎదిగారు. ఈ సినిమా మెప్పిస్తుందనే నమ్మకం ఉంది.మా అబ్బాయి అని చెప్పడం కాదు కానీ, జ్యోతికృష్ణ దర్శకత్వ ప్రతిభ చూసి ఆశ్చర్యపోయాను. మేమందరం చూడని ఓ కొత్త కోణంలో ఈ కథని చూశాడు. మన చరిత్రను ముడిపెడుతూ ఈ తరానికి చేరువయ్యేలా.. ఇండియన్ జోన్స్ తరహాలో సినిమాని గొప్పగా మలిచాడు. సాంకేతికంగా కూడా ఎంతో ఉన్నతంగా ఆలోచించాడు. జ్యోతికృష్ణ పనితీరు చూసి పవన్ కళ్యాణ్ గారు కూడా ప్రశంసించారు.